

తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 186 గురువారం 12 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

వచ్చే విద్యా సంవత్సరం నుంచి
తెలంగాణలో 10+2 విధానం!

- విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు
- తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు ప్రాధాన్యం
- 12వ తరగతి నుంచే నైపుణ్య శిక్షణ
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా మౌలిక వసతులు



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 11 :

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచే టెన్ ప్లస్ టూ (10+2) విధానం అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బోధి పెవెలియన్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యగా పరిగణించి ప్రత్యేక విద్యను అందించాలని స్పష్టం చేశారు. పన్నెండో తరగతి నుంచి నైపుణ్యంపై దృష్టి పెడుతున్నట్లు సీఎం వెల్లడించారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా తెలంగాణ విద్యా విధానంలో సంస్కరణలు తీసుకురావాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యమని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా సర్కారు పాఠశాలలను తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఒక్క విద్యార్థికి కూడా నష్టం జరగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా పేర్కొన్నారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. - మిగతా 2 లో



అగ్ర దేశాలతో పోటీపడేలా
విద్యా సంస్కరణలు

- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క
- సుమారు రూ.11 కోట్ల వ్యయంతో అందుబాటులోకి రానున్న నూతన పాఠశాల భవనం

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 11 :

తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేటలోని - మిగతా 2 లో

ఆంధ్రాకు నీళ్లు
తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకు



- నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్
- కృష్ణా, గోదావరి నీటిని ఏపీ ఎత్తిపోస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చూస్తూ ఉందని నిర్మల్ రైతు గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 11 :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతు సంక్షేమం కన్నా రాజకీయమే ముఖ్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నిర్మల్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు గర్జన మహాసభలో కేటీఆర్ ప్రసంగించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదని పాలకులు తెచ్చిన కరవని ఆరోపించారు. పట్టిసీమ దగ్గర ఏపీ నీళ్లు ఎత్తిపోస్తుంటే, కన్నెపల్లి దగ్గర రేవంత్ ఎందుకు - మిగతా 2 లో

దేశంలోనే క్లీనెస్ట్ సిటీగా నవీ ముంబయి

- లిస్ట్‌లో విజయవాడ, విశాఖ
- దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నవీ ముంబయికి మొదటి స్థానం లభించింది
- రెండో స్థానంలో సూరత్, మూడో స్థానంలో విజయవాడ నిలిచాయి



తొలివార్త,ముంబయి, నవంబర్ 11 :

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వార్షిక స్వచ్ఛతా సర్వేలో నవీ ముంబయి దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. - మిగతా 2 లో

రూ.3,230 కోట్లతో
'యుగే యుగీ భారత్' మ్యూజియం



- రూ. 3,230 కోట్ల ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- నార్త్, సౌత్ బ్లాక్ భవనాల్లో భారీ మ్యూజియం నిర్మాణం
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలంగా రికార్డు
- ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 11 :

భారతదేశ ఘనమైన చరిత్ర, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన బృహత్తర ప్రాజెక్టు 'యుగే యుగీ భారత్ నేషనల్ మ్యూజియం' నిర్మాణానికి మార్గం సుగమమైంది. న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ - మిగతా 2 లో



ప్రభుత్వ వాహనాలుగా
ఎలక్ట్రిక్ కార్లే
మొదటి పాధాన్యత

- కేంద్రం కీలక నిర్ణయం
- కేంద్ర శాఖల స్టాఫ్ కార్లుగా ఇకపై ఎలక్ట్రిక్ వాహనాలు
- ఈవీల కొనుగోలు పరిమితిని రూ. 20 లక్షలకు పెంచిన కేంద్రం
- పెట్రోల్ డీజిల్ కార్ల కొనుగోలు పరిమితి రూ. 10 లక్షలుగా ఖరారు
- అద్దెకు తీసుకునే కార్లలోనూ ఈవీలకే మొదటి ప్రాధాన్యం

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 11 :

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో అధికారుల ఉపయోగం కోసం సమకూర్చే స్టాఫ్ కార్లలో ఇకపై ఎలక్ట్రిక్ వాహనాలకే (ఈవీ) తొలి - మిగతా 2 లో

3 నెలల పాటు
రాయితీపై నిత్యావసరాలు

- పేదలకు ఏపీ సర్కార్ ఊరట
- డిసెంబర్ నుంచి పండుగల నేపథ్యంలో పంపిణీకి నిర్ణయం
- రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటర్ పామాయిల్
- పథకం కోసం రూ.300.60 కోట్ల రాయితీ భరించనున్న ప్రభుత్వం
- సరుకుల సేకరణకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు



తొలివార్త,అమరావతి, నవంబర్ 11 :

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు ఉపశమనం కలిగించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని, డిసెంబర్ నెల నుంచి మూడు నెలల పాటు రేషన్ కార్డుదారులకు రాయితీ ధరలకే నిత్యావసర సరుకులను చౌక ధరల - మిగతా 2 లో

ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్
ప్రాజెక్టులు సిద్ధం కావాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రూ.632 కోట్లతో 789 ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు
- ఖరీఫ్ నాటికి సాగునీరు అందించేలా పనులు పూర్తి చేయాలన్న చంద్రబాబు
- జలహారతి కార్పొరేషన్ ఆధ్వర్యంలో పథకాల పర్యవేక్షణ
- ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక
- 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం



తొలివార్త,అమరావతి, నవంబర్ 11 :

గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను (లిఫ్ట్ ఇరిగేషన్) తక్షణమే పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించేలా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, సౌర విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేడు ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మరమ్మతుల దశలో ఉన్న 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా సుమారు 7.49 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా సాగునీరు అందించవచ్చని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసి, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు.వచ్చే జూన్ నాటికి ఈ పథకాలన్నీ వినియోగంలోకి రావాలని గడువు విధించారు. ఈ పథకాల పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతలను 'జలహారతి కార్పొరేషన్' ద్వారా చేపట్టాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించి పర్యవేక్షణను పటిష్టం చేయాలని తెలిపారు.సమీక్షలో భాగంగా జలవనరుల శాఖ పరిధిలోని భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలపై కూడా చర్చించారు. - మిగతా 2 లో



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో
మరో నూతన పార్టీ 'పీఆర్పీ'

- ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి
- పరివర్తన రాజనీతి పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి
- కొత్త పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయసాయి
- ఏపీ రాజకీయాల్లోకి మరో కొత్త వేదిక

తొలివార్త,అమరావతి, నవంబర్ 11 :

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. పార్టీ పేరు 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) అని ఆయన వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన సభలో వేదపండితుల ఆశీర్వచనాల నడుమ - మిగతా 2 లో

స్థానిక పోరులో వైసీపీ
ఓటింగ్ శాతం పెరిగింది



- వైసీపీ అధినేత జగన్
- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాల నేతలతో జగన్ కీలక భేటీ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని ఆరోపణ
- ఎన్నికల నిర్వహణలో సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం

తొలివార్త
గురువారం 12 - 11 - 2026

సంపాదకీయం

కాలుష్యంతో దాగుడుమూతలు



దీపావళి టపాసుల ప్రభావంతో వాయుకాలుష్యం పెరుగుతుందన్నది కాదనలేని నిజం. పండుగ ముగిసినా ఆ బాణాసంచా పొగవీడక దేశవ్యాప్తంగా చాలా నగరాల్లో గాలినాణ్యత బాగా పడిపోయి జనం ఇబ్బంది పడుతున్నారు. దేశరాజధాని ఢిల్లీ వేరు. అక్కడ శీతాకాలం దగ్గరపడుతున్నప్పటికే సమస్య తీవ్రంగా ఉంటుంది. దీపావళినాటికే జనం వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతూంటారు. అందుకే, ఏటా టపాసులు కాల్చడం మీద కోర్టులో కేసులు, వాదోపవాదాలు, అంతిమంగా న్యాయస్థానం ఏవో కొన్ని నియంత్రణలతో సరేననడం అనవాయితీగా వస్తోంది. అయితే, ఈ ఏడాది ఢిల్లీ గత ఐదేళ్ళలోనే అత్యంత కాలుష్యకారక దీపావళి జరుపుకుంది. అధికారిక లెక్కల్లో దాని ఏక్యూఐ 400 వరకూ ఉన్నా, అనధికారికంగా అది మరో నాలుగింతలు.దీపావళి రాత్రి కాలుష్యం ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిమితులకు 66రెట్లు ఉందన్న ఈ లెక్కలన్నీ కూడా, ఢిల్లీ దాని పరిసర ప్రాంతాల్లోని సగానికి పైగా పొల్యూషన్ మానిటరింగ్ స్టేషన్ల నుంచి డేటా రాకపోయిన తరువాతే. కాలుష్యాన్ని లెక్కగట్టే ఈ స్టేషన్లు దీపావళినాడే పనిచేయకపోవడానికి కారణం ఏమైవుంటుందో ఊహకు అందనిదేమీ కాదు. ఆదివారం అర్థరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకూ కీలకవివరాలు నమోదు కాకుండాపోవడం వెనుక, పరికరాల వైఫల్యం ఉన్నదని ఎవరూ అనుకోరు. వాటి సామర్థ్యాన్ని మించి కాలుష్యం ఉండటంతో అవి షాక్ తిన్నాయో, డేటా మాయం చేస్తే కాలుష్యం కూడా మాయమైపోతుందని అధికారులూ పాలకులూ అనుకున్నారో తెలియదు. ప్రైవేటు సంస్థలు లేదా అంతర్జాతీయ యాప్‌లు చూపించే డేటాకూ అధికారిక డేటాకూ మధ్య తేడాలు ఉండవచ్చు, లెక్కించే విధానాలు వేర్వేరు కావచ్చు. కొన్ని ప్రాంతాల్లో ఏక్యూఐ నాలుగుసంఖ్యల్లో ఉన్నంతమాత్రాన నగరం మొత్తం ఆ స్థాయి కాలుష్యాన్ని ఎదుర్కొందని ఎవరూ అనడం లేదు. కానీ, అత్యంత కీలకమైన రోజున, కాలుష్యాన్ని గణించే ప్రమాణాలు కనబడకపోవడం మాత్రం ప్రభుత్వాన్ని అనుమానించేందుకు అవకాశం కల్పిస్తుంది. హిందువుల పండుగ దీపావళితో ముడిపెట్టే మీరు ఎప్పుడూ కాలుష్యం గురించి ఎందుకు మాట్లాడతారు? అని ఢిల్లీ బీజేపీ నాయకులు ఆప్, కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. అందువల్ల, కాలుష్యం గురించి ఎవరూ అడగకుండా చేయడానికే ఢిల్లీ ప్రభుత్వం డేటా దాచేసిందని అక్కడి ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. తనను మళ్ళీ తప్పుదోవపట్టిస్తున్నారని సర్వోన్నతన్యాయస్థానమూ బాధపడవచ్చు. 20 కొత్త మానిటరింగ్ స్టేషన్లను ఢిల్లీకి అత్యంత దూరంలో నిర్మించడం, వాటిమీద నీరుచల్లడం కూడా ప్రజలను మోసం చేయడానికేనన్న ఆప్ నాయకుల వాదనను కూడా జనం నమ్మేందుకు వీలుంది.దీపావళి ముందురోజుకే ఢిల్లీ కాలుష్యం ప్రమాదకర దశలోకి చేరింది. అందుకు పంజాబ్‌లో పంటవ్యర్థాలు తగలబెట్టడం సహా చాలా కారణాలు ఉండవచ్చు. అయినా, అనేకానేక రూపాల్లో కమ్ముకున్న ఈ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం కోర్టుకు చెప్పుకొని, పలు ఆంక్షలు, నియంత్రణలతో బాణాసంచాకు అనుమతి సాధించింది. తాము నిర్దేశించిన ఆ కొద్దిగంటల్లోనే ఢిల్లీ ప్రజలు టపాసులు కాల్చుకుంటారని బహుశా తీర్పుచెప్పిన న్యాయమూర్తులు కూడా నమ్మివుండరు. ఉదయం ఒకగంట, రాత్రి ఓ రెండుగంటపాటు మాత్రమే టపాసులు కాల్చుకోవచ్చునని కోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర ఉల్లంఘనకు గురైంది. కొన్ని ప్రాంతాల్లో రోజంతా, అర్థరాత్రి దాటిన తరువాత కూడా టపాసులు కాల్చినందున, గాలి నాణ్యత దారుణంగా పడిపోయి, కొన్ని చోట్ల ఎక్యూఐ 2200వరకూ ఉండటంలో ఆశ్చర్యమేమీ లేదు. గ్రీన్‌క్రాకర్స్ పేరిట ఇచ్చిన అనుమతి కూడా వ్యాపారులు, అధికారుల చేతివాటంతో తీవ్రంగా దుర్వినియోగమైంది. ప్రజలు వాటినే పూర్తిగా వాడలేదని ఈ ప్రమాదకర పరిస్థితులు తెలియచెబుతున్నాయి. దీపావళి రాత్రి పీఎం 2.5స్థాయి, సల్ఫర్ డయాక్సయిడ్ స్థాయి ఊహకు అందనంతగా పెరిగిపోయాయి. టపాసుల పెట్టెలపై క్యూఆర్ కోడ్లు, ప్రత్యేక విక్రయకేంద్రాల వంటి కోర్టు ఆదేశాలన్నీ నామమాత్రమైపోయి, బాణాసంచాను అనుమతించిన న్యాయస్థానాన్ని ప్రజలు సోషల్ మీడియాలో తప్పుబట్టే పరిస్థితి ఏర్పడింది. తప్పుడు కాలుష్య సమాచారం అన్ని వ్యవస్థల పనితీరునూ దెబ్బతీస్తుంది, పరిష్కారమార్గాల సరికొత్త అన్వేషణకు ఆటంకం ఏర్పడుతుంది. ప్రజలకు, మరీముఖ్యంగా దీపావళినాడు టపాసులు కాల్చిన వారికి వాస్తవం తెలియడం అవసరం. కాలుష్యాన్ని దాచేయడం వల్ల ప్రభుత్వమే ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టినట్టు అవుతుంది. సంస్థాగత జవాబుదారీతనం, ప్రజల్లో అవగాహన, నివారణ చర్యలకోసం కచ్చితమైన డేటా అవసరం. రక్తపోటుకైనా, కాలుష్యం కాటుకైనా యంత్రాలు సరిగా పనిచేయకపోతే ప్రాణానికే ప్రమాదం.

ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సిద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి - జలవనరుల శాఖ, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 4,171 ఎకరాల భూమిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా 903.1 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. కేవలం భూములే కాకుండా కాలువలపై కూడా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించి, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని తెలిపారు.విద్యుత్ రంగానికి ఉన్నట్లుగానే జలవనరుల శాఖకు కూడా 'వాటర్ రెగ్యులేటరీ కమిషన్' ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల తరహాలోనే సాగునీటి రంగంలోనూ ఒక నియంత్రణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నీటి కేటాయింపులపై ఈ కమిషన్ నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దవచ్చన్నారు.ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టులను రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని సీఎం లక్ష్యం నిర్దేశించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కొరత రానివ్వబోమని హామీ ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

3 నెలల పాటు రాయితీపై నిత్యావసరాలు

మొదటిపేజీ తరువాయి - దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని నిశ్చయించింది.ఈ పథకంలో భాగంగా కిలో కందిపప్పును రూ.100, లీటరు పామాయిల్‌ను రూ.125, కిలో గోధుమ పిండిని రూ.25 చొప్పున పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధర కిలోకు రూ.170 నుంచి రూ.200 వరకు ఉండటంతో, ప్రభుత్వ నిర్ణయం పేద కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరటనివ్వనుంది.ఈ పథకం అమలుకు ప్రభుత్వం నెలకు రూ.100.20 కోట్లు, మూడు నెలల కాలానికి మొత్తంగా రూ.300.60 కోట్ల మేర సబ్సిడీ భారాన్ని భరించనుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కందిపప్పు సరఫరా నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని 1.20 లక్షల టన్నుల నిల్వలను కోరగా, ప్రస్తుతం 40,338 టన్నుల ముడి కందులను కేంద్రం కేటాయించింది.కేంద్రం కేటాయించిన ముడి కందులను సేకరించి, మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేయాలని, అలాగే పామాయిల్ సేకరణకు తక్షణ చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ పథకాన్ని మూడు నెలల అనంతరం కూడా కొనసాగించాలంటే ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

పట్టభద్రుల ఓటరు నమోదు తీరుపై కవిత ఆందోళన

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కవిత

ఓటుతోనే మార్పు సాధ్యమని వ్యాఖ్య

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సర్వమత ప్రార్థనల అనంతరం ఆమె గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో త్వరలోనే 77 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కవిత తెలిపారు. తెలంగాణలోని 4 కోట్ల జనాభాలో దాదాపు 80 లక్షల మంది వరకు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అయితే అందులో కనీసం 10 లక్షల మంది కూడా ఓటర్లుగా నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన పట్టభద్రులంతా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోందని కవిత ఆరోపించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, డబ్బులకు అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు తమ పార్టీ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది ఎన్నికల యుద్ధరంగంలోకి దించుతున్నామని ఆమె పేర్కొన్నారు.

స్థానిక పోరులో వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాలకు చెందిన పార్టీ నేతలతో జగన్ ఈరోజు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలపై నేతలతో ఆయన చర్చించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... "చంద్రబాబు ప్రభుత్వం చేసిన అక్రమాలను ప్రజలంతా చూశారని, వాస్తవాలను ప్రజలు కూడా బాగా అర్థం చేసుకున్నారని" పేర్కొన్నారు. ఎన్నికలు ఏమాత్రం సజావుగా జరిగి



ఉన్నా వైసీపీకి అనుకూలంగా ఇంకా భారీగా ఓటింగ్ శాతం నమోదయ్యేదని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్లు, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అడ్డంకులు సృష్టించి అక్రమాలకు తెగబడ్డారని ఆరోపించారు.అన్ని రకాల అవకతవకలు, దాడులు జరిగినప్పటికీ వైసీపీకి ప్రజా మద్దతు తగ్గలేదని జగన్ స్పష్టం చేశారు. "2024 ఎన్నికలతో పోలిస్తే వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది" అని ఆయన వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు చోటుచేసుకున్నప్పటికీ పార్టీ ఓటింగ్ శాతం పెరగడం వైసీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతలు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ 'పీఆర్పీ'

మొదటిపేజీ తరువాయి - ఆయన పార్టీ పేరును ప్రకటించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండాను కాషాయ, తెలుపు రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మద్దతుదారులు, అభిమానులతో విజయసాయిరెడ్డి 'పీఆర్పీ' అంటూ నినాదాలు చేయించారు. సభకు వచ్చిన కార్యకర్తలు 'జై శ్రీరామ్', 'విజయసాయిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం స్పష్టమైన రాజకీయ శూన్యత ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్సీపీ రెండింటి తీరుతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయం అవసరమని భావించి కొత్త పార్టీని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి ముగింపు పలకడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.దేశభక్తి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీని కేవలం రెండు కుటుంబాలు మాత్రమే పాలించాలా అని ఆయన ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు వైసీపీ కీలక నేతగా పనిచేసిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు సొంతంగా పార్టీని స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు.

రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం


మొదటిపేజీ తరువాయి - అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3,230 కోట్లుగా నిర్ణయించారు.న్యూఢిల్లీలోని రైసినా హిల్స్‌పై రాష్ట్రపతి భవన్‌కు ఇరువైపులా ఉన్న చారిత్రక నార్త్, సౌత్ బ్లాకుల్లో ఈ సరికొత్త జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 1912 నుంచి 1931 మధ్య కాలంలో నిర్మించిన ఈ కట్టడాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నూతన భవనాల్లోకి మారిన తర్వాత, వాటిని ప్రజా సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారు. ఈ క్రమంలో భవనాల అసలు శైలి, చారిత్రక నిర్మాణ వారసత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా పునరుద్ధరించనున్నారు.ఈ మ్యూజియం ద్వారా భారతదేశ అనాది నాగరికతా ప్రయాణం, వైవిధ్యం, భౌతిక మరియు అభౌతిక వారసత్వాన్ని సమగ్రంగా ప్రదర్శించనున్నారు. అత్యాధునిక ఇమ్మర్సివ్ సాంకేతికత, సందర్శకులను ఆకట్టుకునే ప్రత్యేక థీమాటిక్ గ్యాలరీలతో అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలకు ధీటుగా దీనిని రూపొందిస్తున్నారు. పూర్తయిన తర్వాత సుమారు 1,78,509 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలం (డిస్‌ప్లే ఏరియా) కలిగిన మ్యూజియంగా ఇది రికార్డు సృష్టించనుంది.ఈ ప్రాజెక్టును 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మొదటి పబ్లిక్ గ్యాలరీ అయిన 'అడోర్న్‌మెంట్'ను నార్త్ బ్లాక్‌లో 2027 ద్వితీయార్థంలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మ్యూజియాన్ని ఏటా దాదాపు ఒక కోటి మందికి పైగా సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.కేబినెట్ ఆమోదించిన రూ.3,230 కోట్ల నిధులను గ్యాలరీల అభివృద్ధి, ప్రాచీన వస్తువుల భద్రత, పరిరక్షణ, సందర్శకుల సౌకర్యాలు, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటెలిజెంట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన మౌలిక వసతుల కల్పన కోసం వినియోగిస్తారు. భవిష్యత్తులో టికెట్ల విక్రయాలు, ఆహార మరియు పానీయాల విభాగాలు, ప్రత్యేక కార్యక్రమాల వేదికల అద్దెలు, డిజిటల్ అనుభవాలు, గైడెడ్ టూర్లు మరియు ప్రత్యేక రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మ్యూజియానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోనున్నారు.ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023 మే 18న తొలిసారిగా ప్రకటించగా, 2026 జూలై 27న పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు దీనికి ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. తాజా కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.ద

దేశంలోనే క్లీనెస్ట్ సిటీగా నవీ ముంబయి

మొదటిపేజీ తరువాయి - ఈ జాబితాలో సూరత్ రెండో స్థానంలో నిలవగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విజయవాడ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు ఈ స్వచ్ఛతా పురస్కారాలను ప్రదానం చేశారు. 10 లక్షల పైబడిన జనాభా కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కే చెందిన గ్రేటర్ విశాఖపట్నం (+ఎవీజ) దేశంలోనే క్లీనెస్ట్ సిటీగా మొదటి స్థానంలో నిలిచింది. ఈ విభాగంలో వైజాగ్ తర్వాతి స్థానాల్లో జబల్‌పూర్, లఖ్‌నవూ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. 3 నుంచి 10 లక్షల జనాభా విభాగంలో మధ్య ప్రదేశ్‌లోని ఉజ్జయిన్ తొలి స్థానం దక్కించుకోగా, చండీగఢ్ రెండో స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు మూడో స్థానంలో నిలిచి సత్తా చాటాయి. గత 8 సంవత్సరాలుగా వరుసగా దేశంలోనే క్లీనెస్ట్ సిటీగా అగ్రస్థానంలో నిలుస్తూ వచ్చిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ ఈ ఏడాది టాపర్ల జాబితాలో చోటు దక్కించుకోకపోవడం గమనార్హం.

ప్రభుత్వ వాహనాలుగా ఎలక్ట్రిక్ కార్లే మొదటి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి - ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రాథమిక, ప్రాధాన్య ఎంపికగా (డిఫాల్ట్ అండ్ ప్రిఫర్డ్ ఛాయిస్) నిర్ణయిస్తూ ఆర్థిక శాఖ పరిధిలోని వ్యయ విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్) అధికారిక ఉత్తర్వులు జారీ



చేసింది. ఈ కొత్త నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది.కేంద్ర ప్రభుత్వ తాజా ఆదేశాల ప్రకారం.. మంత్రిత్వ శాఖలు, విభాగాలు కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ కార్ల గరిష్ఠ డీలర్ ధర (నెట్ డీలర్ ప్రైస్) పరిమితిని రూ.20 లక్షలకు పెంచారు. గతంలో ఉన్న పరిమితితో పోలిస్తే ఇది రెట్టింపు కావడం గమనార్హం. అదే సమయంలో పెట్రోల్, డీజిల్, హైబ్రిడ్ వంటి సాంప్రదాయ అంతర్గత దహన ఇంజిన్ (ఐసీఈ) వాహనాల గరిష్ఠ కొనుగోలు ధర పరిమితిని రూ.10 లక్షలుగా ఖరారు చేశారు. దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడం, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, మార్కెట్ పరిస్థితులు మరియు వాహనాల దీర్ఘకాలిక నిర్వహణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.ఇకపై వివిధ శాఖల్లోని పాత ఐసీఈ కార్లను తొలగించినప్పుడు (కండెమ్నేషన్) లేదా వాటి స్థానంలో కొత్త వాహనాలను సమకూర్చుకోవాల్సి వచ్చినప్పుడు సాధారణంగా ఎలక్ట్రిక్ కార్లనే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కేవలం కొత్త వాహనాల కొనుగోలుకే కాకుండా, కార్యాలయ అవసరాల కోసం కార్లను అద్దెకు తీసుకునే సందర్భాల్లో కూడా ఈవీలకే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2022 సెప్టెంబర్ 1న జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా అద్దె వాహనాల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.అయితే, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం లేదా కొనుగోలు ఆచరణాత్మకం కాదని భావిస్తే మాత్రం ఐసీఈ వాహనాల కొనుగోలుకు మినహాయింపు కోరే అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు, బలమైన కారణాలతో కూడిన ప్రతిపాదనను వ్యయ విభాగానికి పంపాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదనకు సంబంధిత మంత్రిత్వ శాఖ లేదా విభాగం కార్యదర్శి ఆమోదం, ఫైనాన్షియల్ అడ్వైజర్ ఏకీభావం తప్పనిసరి. ఆయా ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వ్యయ విభాగం మినహాయింపులపై నిర్ణయం తీసుకుంటుంది. వాహనాల కొనుగోలు ప్రక్రియ మొత్తం జనరల్ ఫైనాన్షియల్ రూల్స్ (జీఎఫ్ఆర్) 2017 నిబంధనలకు లోబడి కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేసింది.

అగ్ర దేశాలతో పోటీపడేలా విద్యా సంస్కరణలు



మొదటిపేజీ తరువాయి - విద్యానగర్‌లో నూతన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' భవన నిర్మాణానికి ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. స్థానిక బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహం ప్రాంగణంలో సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.11 కోట్ల అంచనా వ్యయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్', 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలోని పది అగ్రదేశాలతో తెలంగాణ విద్యార్థులు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ పటిష్ఠపరుస్తున్నారని పేర్కొన్నారు.కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగానే సెమీ రెసిడెన్షియల్ విధానంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. ఈ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు డిజిటల్ బోధన అందించడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. మరోవైపు, ఉపముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హనుమకొండలో ముందస్తు చర్యగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

ఆంధ్రాకు నీళ్లు తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకు

ఎత్తిపోయడం లేదన్నారు. ఆంధ్రాకు నీళ్లు, తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు, నీళ్లపై పట్టింపు లేదన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ రైతుల కోసం కేసీఆర్ సదర్మాట్ డ్యాం కట్టినా కాంగ్రెస్‌కు, దాన్ని వినియోగించుకోవడం రావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు నిజాంసాగర్‌కు ఎత్తిపోస్తే, ఎల్‌నినో వచ్చినా ఇన్ని తిప్పలు వచ్చేవి కాదన్నారు. రైతుల కన్నీళ్ల కన్నా తన గడ్డంమీదే ముఖ్యమంత్రికి దృష్టి ఎక్కువగా ఉందని కేటీఆర్ ఆక్షేపించారు. ఎల్‌నినో గురించి సీఎం రైతులకు ధైర్యం చెప్పడం లేదని, కరోనా సమయంలో కేసీఆర్ అందరికీ అండగా నిలిచారని వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఊళ్లో నాటకాలు వేయాలని ముఖ్యమంత్రి చెప్తున్నారని, నాటకాలు, ఉపన్యాసాలతో రైతుల కడుపు నిండదన్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని గూడేలను కేసీఆర్ గ్రామపంచాయతీలు చేశారని కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని 4.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారన్నారు. తాము ప్రతి గ్రామానికో ట్రాక్టర్ కొనిస్తే, వాటికి డీజిల్ పోయడానికి కూడా కాంగ్రెస్‌కు చేతకావడం లేదన్నారు. మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్లు అప్పుచేసిందని ఆరోపించారు. అమ్మఒడి వాహనాలు, గర్భిణులు, బాలింతలకు ప్రసూతి సహాయం ఆపేశారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే విద్యా భరోసా ఇస్తామని, ఇప్పుడు రూ.12 వేల కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్ బాకీలుపెట్టారని ఆరోపించారు.ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను రేవంత్ ప్రభుత్వం ఆగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. సంక్షేమాలన్నీ ఆపేశారని, ఆ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్లాయని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ మాయమైందని, కేసీఆర్ కిట్ ఆగమైందన్నారు. బ్యాంకు రుణాలు వెంటనే రీ షెడ్యూల్ చేయాలని సభ



వేదికగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన రైతు రుణమాఫీ కూడా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నిర్మల్‌కు బీజేపీ ఎమ్మెల్యే ఏమీ చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. మన్యం ప్రజలను అభివృద్ధి చేసేందుకు,కేసీఆర్ నిర్మల్‌ను జిల్లా చేశారన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు అష్ట గ్రహాల్లా మారారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు దొందూ దొందే అని ధ్వజమెత్తారు.

తెలంగాణ ఆర్టీసీ బస్ స్టేషన్లలో ఫ్రీ వైఫై!

రాష్ట్రంలో 86 రద్దీ బస్ స్టేషన్లలో ఉచిత వైఫై

ఒక్కో బస్ స్టేషన్‌కు ప్రత్యేక కంట్రోలర్ నియామకం

బస్సుల వివరాల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్లు

కొత్త టైమ్ టేబుల్ బోర్డుల ఏర్పాటు

అన్ని బస్ స్టేషన్లలో త్వరలో సీసీ కెమెరాలు

తెలంగాణలోని బస్ స్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే బస్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 5 వేల మందికిపైగా ప్రయాణికుల రద్దీ ఉండే



86 బస్ స్టేషన్లను గుర్తించింది. వీటిలో దశలవారీగా ఉచిత వైఫై సదుపాయం అందుబాటులోకి తీసుకురానుంది.గుర్తించిన బస్ స్టేషన్లలో ఇప్పటికే ఒక్కో కంట్రోలర్‌ను నియమించింది. ప్రయాణికులు బస్సుల వివరాలు, రాకపోకల సమయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్లను ఏర్పాటు చేసింది. కొత్త టైమ్ టేబుల్ బోర్డులను కూడా అందుబాటులోకి తీసుకురానుంది. ప్రయాణికుల భద్రతతో పాటు బస్ స్టేషన్లలో రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అన్ని బస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనుంది. వీటిని సంబంధిత ప్రాంతీయ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయానికి అనుసంధానించనున్నారు. తద్వారా బస్ స్టేషన్లలో పరిస్థితులను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.బస్ స్టేషన్లలో వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు సంస్థ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

ఎక్సలెంట్ స్పోర్టివా 2026 క్రీడా పోటీలను ప్రారంభించిన

ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలివార్త) : మణుగూరు మండలంలోని సీ-టైప్ ఎక్సలెంట్ హైస్కూల్ లో నిర్వహించిన ఎక్సలెంట్ స్పోర్టివా--2026 క్రీడా పోటీలను పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో చదువుతో పాటు క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని, పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి చక్కటి వేదికగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను అభినందించి, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు, క్రీడా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి

కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని ప్రవేశపెట్టింది

పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల,





భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలివార్త) :భూ భారతి భూ రీసర్వే అవగాహన సదస్సులో పాల్గొన్న కొత్వాల తెలంగాణ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న పలు భూసమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని ప్రవేశ పెట్టిందని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల డైరెక్టర్ శ్రీనివాసరావు,అన్నారు భూ భారతి - భూ రీసర్వేలో భాగంగా బుధవారం పాల్వంచ ఇంజనీర్స్ అసోసియేషన్ హాలులో రెవిన్యూ అధికారులు, తహశీల్దార్ దారా ప్రసాద్, పాల్వంచలోని రైతులు, కార్పొరేటర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసింది. ఈ సదస్సులో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆదేశాలతో భూసర్వే చేపట్టి,నిజమైన రైతులులకు హక్కు పత్రాలు ఇవ్వనుందన్నారు పాల్వంచలో అపరిష్కృతంగా ఉన్న 999, 444, 817, 727 సర్వేనెంబర్ గల భూములను రీసర్వే చేసి పట్టణం వాసుల బాధలు తీర్చనుందని కొత్వాల అన్నారు.ఇబ్బందులు పడుతున్న రైతులకు, గృహాల యజమానులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.రీ సర్వే వారం రోజుల్లో ప్రారంభం కానుందని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దార ప్రసాద్, టౌన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్, కార్పొరేటర్ లు కాల్వ భాస్కర్ రావు, కొత్వాల విమలాదేవి, పైడిపల్లి జయలక్ష్మి, బానోత్ బాలూ నాయక్, దంతెలోయిన నరేష్, శరపా శాంత, దున్నపోతుల మణి, గుర్రం వెంకటేశ్వర్లు, నామా కీర్తి, రైతులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు






భద్రాచలం నవంబర్ 11 (తొలివార్త) : దుమ్ముగూడెం మండలం, కొత్త దంతనం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మహిళా సమాఖ్య భవనం (వి వో బిల్డింగ్) నిర్మాణానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎంతగానో ఉపయోగపడేలా ఈ భవనాన్ని నిర్మించాలని సూచించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత సమయంలో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశించారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, వారి సమావేశాలు, ఇతర కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం నవంబర్ 11(తొలి వార్త) దుమ్ముగూడెం మండలం, చిన్నబండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ నిర్మాణ పనులను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే శక్తివంతమైన సాధనమని, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ఒకే ప్రాంగణంలో మెరుగైన విద్యా సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వస్తాయని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మంచి విలువలు అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాల భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం





రామన్నపేట, నవంబర్ 11 (తొలివార్త) : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రతి ఒక్కరూ తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత న్యాయ సహాయ సేవలను అందిస్తున్నట్లు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు నవంబర్ 9న నిర్వహించే న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ, రామన్నపేట ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి ఎస్. శిరీష ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో న్యాయ సేవాధికార సంస్థలు పనిచేస్తున్నాయని వివరించారు. అర్హులైన పేదలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు తదితరులు నిబంధనల ప్రకారం ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని వారు సైతం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు. అలాగే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే వివిధ సేవలు, న్యాయ సహాయం పొందేందుకు అనుసరించాల్సిన విధానం, ప్రజలకు చట్టం కల్పించిన హక్కులు, బాధ్యతల గురించి ప్రజలకు వివరించారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది కూనూరు శ్రీనివాస్ ప్రజలకు వివిధ న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం సభ్యుడు కె. శ్రీశైలం, న్యాయ సేవా స్వచ్ఛంద కార్యకర్త వై. యాదయ్య పాల్గొని తమ వంతుగా ప్రజలకు న్యాయపరమైన సూచనలు అందించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి వి. సైదిరెడ్డి, మండల పంచాయతీ అధికారి ఎం.డి. రఫీ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉచిత న్యాయ సహాయ సేవలు, న్యాయాన్ని పొందే విధానం, చట్టపరమైన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నకిలీ విలేకర్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

వైరాలో ఎలాంటి ప్రెస్ క్లబ్ లేదు.

మీడియా పేరుతో మోసాలకు పాల్పడితే సహించేది లేదు.

ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయటంపై జర్నలిస్టుల ఆగ్రహం.

అక్రమ బెదిరింపులు వసూళ్లకు పాల్పడే వాటిపై పోలీసులకు ఫిర్యాదు.





వైరా నవంబర్ 11 (తొలివార్త) : మీడియా పేరుతో ప్రెస్ క్లబ్ పేరుతో ప్రజలను అధికారులను ప్రజాప్రతినిధులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని వైరా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హెచ్చరించారు. వైరాకు సంబంధం లేని కొందరు వ్యక్తులు వైరా ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయటంపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వైరాలో మీడియా ప్రతినిధులు సమావేశమై ప్రకటన విడుదల చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరాలు ప్రత్యేకంగా ఎలాంటి ప్రెస్ క్లబ్ లేదని జర్నలిస్టులందరూ ఐక్యతతో ఒకే కుటుంబంగా కలిసి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. వైరా మీడియాతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయడం ప్రజలను తప్పు దోవ పట్టించడమేనని పేర్కొన్నారు. వైరా ప్రాంతంలో సుమారు 40 మందికి పైగా జర్నలిస్టులు వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోనికి తీసుకువస్తున్నారని తెలిపారు. అలాంటి జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీసే విధంగా అర్హత సంబంధం లేని వ్యక్తులు క్లబ్బుల పేరుతో తెరపైకి రావడానికి తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ పేరుతో ఎవరైనా ప్రజలను అధికారులను ప్రజాప్రతిని భయభ్రాంతులకు గురి చేస్తే వెంటనే స్థానిక జర్నలిస్టులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

పోలీసులకు జర్నలిస్టుల ఫిర్యాదు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చి విలేకరులమంటూ కొందరు వ్యక్తులు అక్రమ బెదిరింపులకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణల పై సమావేశంలో చర్చించారు. వైరా తో సంబంధం లేని వ్యక్తులు వైరా ప్లస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీడియా పేరుతో ఎవరైనా అధికారుల వద్దకు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి బెదిరింపులకు పాల్పడిన అక్రమ వసూళ్లకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వైరాలో ఉన్నది ఒక్కటే జర్నలిస్ట్ కుటుంబమని ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యతతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టంగా తెలియజేశారు. నిజమైన జర్నలిస్టులకు మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు మధ్య ప్రజలు తేడాను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు మేడాప్రసాద్ సూతగాని ప్రేమ్చంద్ తాండ రమేష్ పులి కృష్ణ అర్జున్ రావు ఏఫూరి రాజారావు ఎక్కిరాల శ్రీనివాసరావు గొల్లమందల విజయ్ మేద సంపత్ కొత్త వెంకటేశ్వరరావు నల్లమోతు శ్రీనివాసరావు మెరుగు కృష్ణ ఆది శ్రీనివాస్ అతావుల్లా మహేష్ రఫీ శేషగిరి ఈటీవీ నరసింహారావు గద్వాల్ రవీందర్ సూతగాని శ్రీకాంత్ వీరారెడ్డి అక్కిసెట్టి రవితేజ లక్ష్మీనాచారి చెర్రీ, భూక్య శ్రీనివాస్ ధర్మపురి రవితేజ పాటిబండ్ల మహేష్ ఆ దూరి ప్రేమ్ ఇజ గాని మురళి దినేష్ నాగరాజు చింతల వసంతరావు పగడాల వెంకటకృష్ణ సాయి కృష్ణ హరి వెంకట్ నాగేశ్వరరావు గొలమందల బాబు రిజ్వాన్ రేజర్ల నాగరాజు మోదుగు వినోద్ కాకటి వినోద్ మోదుగు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనలో హెచ్ఎంటీ రిటైర్డ్ ఉద్యోగులకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 11 (తొలివార్త) : ప్రతి నిధి. పీఎఫ్, గ్రాట్యుటీ, ఈఎల్ ఎన్క్యాష్మెంట్ వంటి న్యాయబద్ధమైన చెల్లింపుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ హెచ్ఎంటి మిషన్ టూల్స్ కంపెనీ (ఎంటిహెచ్ ఁ పిటిహెచ్ యూనిట్స్) కు చెందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం -18/23 ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని రిటైర్డ్ ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హెచ్ఎంటి రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తుందని, ఉద్యోగులు 35 - 40 సంవత్సరాల పాటు తమ సేవలను అందించి పదవి విరమణ చెందితే, ఉద్యోగులకు న్యాయబద్ధంగా అందాల్సిన పీఎఫ్, గ్రాట్యుటీ, ఈఎల్ ఎన్క్యాష్మెంటు చెల్లింపుల్లో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, 2023వ సంవత్సరంలో హెచ్ఎంటినీ సందర్శించేందుకు వచ్చిన కేంద్రమంత్రి కుమారస్వామి తో కూడా ఈ విషయంపై చర్చించగా రెండు నెలల్లో రిటైర్డ్ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. దాదాపు 40 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఎటువంటి న్యాయబద్ధమైన డిమాండ్లను, చెల్లింపులను ఉండకుండా పరమపదించడం తీవ్ర బాధాకరమైన విషయం. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగులంతా జేఏసీగా ఏర్పడి ధర్నాలను చేపట్టినట్లయితేనే సమస్య పరిష్కారమవుతుందని, ఉద్యోగులకు దక్కాల్సిన న్యాయబద్ధమైన డిమాండ్లను సాధించడంలో మా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు బిఎన్. మధు కృష్ణ, నారాయణ రెడ్డి, ఆర్. మహేందర్, రాములు గౌడ్, రవీందర్, బిఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై దొరికిన విలువైన పర్సును సీఐ ఎల్లయ్య కి అప్పగింత



భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలివార్త) : అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన ఆటో యూనియన్ డ్రైవర్లు తమ నిజాయితీని చాటుకున్నారు. బుధవారం రోడ్డుపై ఆటో డ్రైవర్ కు ఒక పర్సు కనిపించడంతో దానిని పరిశీలించగా అందులో రూ.1,000 నగదుతో పాటు పాన్ కార్డు, ఏటీఎం కార్డు, ఆధార్ కార్డు,ఫోటోలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పర్సును, ఆటో డ్రైవర్ అశ్వాపురం పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి సీఐ సీహెచ్ ఎల్లయ్య కి అప్పగించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల నిజాయితీని,సీఐ ఎల్లయ్య, పోలీస్ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సాధినేని బలరాం, బోళ్ల రమణయ్య, బోళ్ల శ్రీనివాసరావు, ఎస్.కె. నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన

ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలివార్త) : బూర్గంపాడు మండల మార్కెట్ యార్డులో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడపిల్లల వివాహం ఆర్థికంగా భారంగా మారకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ, వారి కుటుంబాల్లో వివాహ వేడుకలు సంతోషంగా జరిగేలా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో తహశీల్దార్ సంబంధిత శాఖల అధికారులు, మండల అధ్యక్షులు పి సుధాకర్ రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఐకెపిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

మున్న మల్లయ్య యాదవ్



నూతనకల్. నవంబర్ 11 (తొలివార్త) : నూతనకల్ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని పోసి దాదాపు 10 రోజులుగా పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన రైతులు పూర్తిగా మోసపోయారని అన్నారు ఒకపక్క అకాల వర్షాలు మరోపక్క ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వాటిల్లుతుంద ని తెలిపారు ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి, కొనుగోళ్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన

డిఈఓ ఎస్. శంభు ప్రసాద్

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 11 (తొలివార్త) : బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను (జి హెచ్ఎస్ బూర్గంపాడు) జిల్లా విద్యాధికారి (డి ఈ ఓ) ఎస్. శంభు ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని అన్ని రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, గ్రౌండ్ మెయింటెనెన్స్ చక్కగా నిర్వహిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎస్. రవిలా దేవిని అభినందించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ మీటింగ్ నిర్వహించి, విద్యార్థులు 100 శాతం హాజరు, 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. శంకర్, బి. లలిత, ఎన్.వి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న అభివృద్ధి కళ్ళ కనబడడం లేదా

కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఆవుల రవి



భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలి వార్త) ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు మానండి... పదేళ్ల పాలనలో ఏం చేశారో ముందు చెప్పాలని అశ్వాపురం అభివృద్ధిపై మాట్లాడే ముందు బీఆర్ఎస్ నాయకులు తమ పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పాలనీ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఆవుల రవి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అశ్వాపురం మండల ప్రజల సమస్యల పేరుతో విడుదల చేసిన బహిరంగ లేఖను పరిశీలించాం. ప్రజా సమస్యలపై మాట్లాడటం తప్పు కాదు. కానీ పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉండి, అశ్వాపురం మండల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో కృషి చేయని మీరు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది.ప్రజలకు అన్నీ తెలుసు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని సమస్యలు ఇప్పుడు మాత్రమే గుర్తుకొచ్చాయా? అని ఆవుల రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉంది. అదే సమయంలో గతంలో అధికారంలో ఉన్నవారిని కూడా ప్రజలు ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నారు.ముందుగా మీ పదేళ్ల పాలనకు లెక్క చెప్పండి! మీరు ప్రస్తావించిన 21 డిమాండ్లలో చాలా సమస్యలు ఈరోజు నిన్న పుట్టుకొచ్చినవి కావు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలే. మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు వాటిని ఎందుకు పరిష్కరించలేదు? ప్రజలకు తెలియజేయండి. అశ్వాపురం మెయిన్ రోడ్డువిస్తరణ సెంట్రల్ లైటింగ్ మేమే మంజూరు చేయించాం అన్ని చెప్పుకుంటారుకదా.. మరి అప్పుడే ఎందుకు పనులు పూర్తి చేయలేదు? మీరు కొబ్బరికాయలు కొట్టి.. మమా.. అనిపించారు. తప్ప చేసిందేమీ,లేదన్నారు .గ్రామపంచాయతీలకు అవసరమైన శాశ్వత భవనాలు మరి అప్పుడు ఎందుకు నిర్మించలేదో చెప్పాలన్నారు.పదేళ్లలో,మొండికుంటను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేసి, పి హెచ్ సి, ఎందుకు తేలేకపోయారో మొండికుంట ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత నీ,మీద,ఉందన్నారు. తుమ్మలచెరువును మీరు పదేళ్లలో చేయలేనిది ఇప్పుడు అర్జెంటుగా పర్యాటక కేంద్రంగా చేయాలని చేయటం విడ్డూరంగా ఉందంటూ మండలంలోని అన్ని గ్రామాలకు డ్రైనేజీ, బీటీ రోడ్లు, వంతెనలు ఎందుకు పూర్తి చేయలేదు,అని, అడుగుతున్నావు. నువ్వు సర్పంచ్ గా ఉండి 6 ఏండ్ల లో ఎన్ని డ్రైనేజ్ లు ఎన్ని సి సి, రోడ్లు వేయించావో చెప్పాలన్నారు. మండలంలో సుమారు 840 మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం ద్వారా సుమారు 42 కోట్లతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని చెపుతూ త్వరలో రెండో విడతలో మండలానికి అధిక ప్రాధాన్యతకు కృషి చేస్తామని అంటూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో పేదలకు నీడ కల్పించడంలో ఘోరవిఫలం చెందారన్నారు.. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నడూ లేనివిధంగా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ అసెంబ్లీ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు,మండలంలో సుమారు రూ.5 కోట్లతో సీసీ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. హెచ్ ఏ ఎం నిధుల కింద మంజూరైన రూ.186 కోట్ల రహదారి అభివృద్ధి నిధుల్లో అశ్వాపురం మండలానికి రావాల్సిన పనుల కోసం కృషి చేస్తున్నామంటూ పంచాయతీరాజ్ శాఖ నుంచి కేటాయించిన ప్రత్యేక నిధుల్లో మండలానికి రావాల్సిన వాటా ద్వారా గ్రామీణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని చెపుతూ మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తుమ్మలచెరువు ఆయకట్టుతో పాటు గోల్లగూడెం ప్రాంత రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామన్నారు. సుమారు 7 వేల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కల్పించడమే గాక లెఫ్ట్ కెనాల్ ద్వారా మండలంలోని అశ్వాపురం, జగ్గారం, మిట్టగూడెం పరిధిలోని రైతులకు లబ్ధి చేకూరే దిశగా కృషి జరుగుతోందన్నారు.రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని గోదావరి నీటిని నిల్వ చేసే తాత్కాలిక ఏర్పాట్లకు శ్రీకారం చుట్టాం.అశ్వాపురం--మొండికుంట మీదుగా గొందిగూడెం వరకు సుమారు రూ.22 కోట్లతో బీటీ రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాం.ఇవి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కొన్ని మాత్రమే. ఇంకా అనేక పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మీ బహిరంగ లేఖలో పేర్కొన్న డిమాండ్లను మేము వ్యతిరేకించడం లేదు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పని జరగాలని మేము కూడా కోరుకుంటున్నాం.మీరు సూచించిన ప్రతి సమస్యకు గత పదేళ్లలో మీరు చేసిన ప్రయత్నాలు ఏమిటి? ఎన్ని ప్రతిపాదనలు పంపారు? ఎన్ని నిధులు మంజూరు చేయించారు? ఎన్ని పనులు పూర్తి చేశారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి పేర్కొన్నారు. మీకు నిజంగా అశ్వాపురం అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే రాజకీయ తప్పుడు విమర్శలను పక్కనపెట్టి, మండల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేయడానికి ముందుకు రండి అంటూ సూచించారు.అయితే ఆ ప్రజాస్వామ్య బాధ్యత కేవలం ప్రశ్నించడం మాత్రమే కాదు. ప్రజలకు వాస్తవాలు చెప్పడం కూడా బాధ్యతే.అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు వాటిని గుర్తించాలి.లోపాలుంటే నిర్మాణాత్మకంగా ప్రశ్నించాలి. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వానికి సహకరించాలి. కాంగ్రెస్,ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలోనే ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలను చూడకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, వార్తల్లో ఉండేందుకే, మెప్పు పొందడానికి బహిరంగ లేఖల పేరుతో పదే పదే పాడిందే పాట పాసి పళ్ళ దాసరి,అన్నట్లు, ప్రచారమాధ్యమాల్లో విమర్శలు గుప్పించడం చూస్తుంటే సదరు నాయకుడికి మతిభ్రమించిందా అనే అనుమానం మండల ప్రజల్లో ఉంటుందని ఆవుల రవి తెలిపారు. అశ్వాపురం మండల అభివృద్ధి మా బాధ్యత. పేదలకు ఇళ్లు, రైతులకు సాగునీరు, గ్రామాలకు రోడ్లు, విద్యార్థులకు విద్యా సదుపాయాలు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని, అదేవిధంగా అశ్వాపురం మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని మండల ప్రజలకు తెలుసని ఆవుల రవి అన్నారు .మీ పార్టీ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నేటి ప్రజా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మాని ప్రజల కోసం కలిసి పనిచేయండంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి హితవు పలికారు.

ఎమ్మెల్యేను కలిసి సదర్ కు

ఆహ్వానించిన యాదవ సంఘం నాయకులు





చౌటుప్పల్, నవంబర్ 11 (తొలివార్త) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పల్ మండల గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు తన నివాసంలో కలిసి సదర్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ నెల 14వ తేదీ శనివారం రోజున చౌటుప్పల్ గాంధీ పార్క్ లో సాయంత్రం 5:00 గంటల నుండి సదర్ ఉత్సవాలు జరగనున్నాయి.ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి,సింగిల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్,రాష్ట్ర జేఏసీ నాయకులు చిలుకల శ్రీనివాస్ యాదవ్,చౌటుప్పల్ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్,యాదవ సంఘం నాయకులు నల్ల గణేష్ యాదవ్,మాకోలు శ్రీనివాస్ యాదవ్,వంటల రవి యాదవ్,ఈడుదుల కేశవ్ యాదవ్,తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నూతనకల్. నవంబర్ 11 (తొలివార్త) : మండల కేంద్రంతో పాటు మండల పరిధి లోని ఎడవెల్లి ఎర్ర పహాడ్ గ్రామాలలో గ్రామాలలో వివో ఏ బిల్డింగులను బుధవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి లో శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గాదుదుల లింగరాజు యాదవ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ మరు ప్రసాద్ రావు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉప్పుల వీర్ యాదవ్ గోవర్ధన్ సురేందర్ భయ్యా గంగయ్య తదితరులు పాల్గొన్నారు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన రాజనోళ్ల లక్ష్మి కి అభినందనలు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 11 (తొలివార్త) : ప్రతి నిధి. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన రాజనోళ్ల లక్ష్మి నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి రాజనోళ్ల లక్ష్మి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ మరియు స్వచ్ఛ ఆటో యూనియన్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 11 (తొలివార్త) :ప్రతి నిధి. ఈరోజు నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ మరియు స్వచ్ఛ ఆటో యూనియన్ కార్మికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను సావధానంగా విన్న కొలన్ హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజేందర్, గణేష్, మోహన్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 11 (తొలివార్త) :ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనాలని పలువు ఆహ్వానించారు.

హెచ్ ఎం టి రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 11 (తొలివార్త) : ప్రతి నిధి. హెచ్.ఎం.టీ సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, గ్రాట్యుటీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగులు ఈరోజు హైదరాబాద్‌లోని హెచ్ఎంటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెచ్ఎంటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు,కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పీఎఫ్, గ్రాట్యుటీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక బిజెపి నాయకుడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లి, పార్లమెంట్‌లో ప్రస్తావించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా హెచ్ఎంటీకి చెందిన భూములు అన్యాక్రాంతమవుతూ, కబ్జాలకు గురవుతున్నాయని, సంస్థ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత హెచ్ఎంటీ యాజమాన్యంపై ఉందని గుర్తు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో హెచ్ఎంటీ రిటైర్డ్ ఉద్యోగుల జేఏసీ సభ్యులు జీవి నారాయణ రెడ్డి, రాములు,మధు కృష్ణ, రవీందర్ , యాదగిరి, కుమార స్వామి, మహేందర్, మాల్యాద్రి మరియు ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైరా ప్రెస్ క్లబ్ కు స్థలం ఏర్పాటు చేయాలి.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత.





వైరా నవంబర్ 11 (తొలివార్త) : నియోజవర్గ కేంద్రమైన వైరాలో జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ భావన నిర్మాణానికి స్థలం కేటాయించాలని అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వైరా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తహసీల్దార్ సురేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోనికి తీసుకువస్తూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ నిత్యం విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సౌకర్యార్థం వైరాలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. అదేవిధంగా జీవో నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణారావు మేడాప్రసాద్ సూతగాని ప్రేమ్చంద్ తాండ్ర రమేష్ పులి కృష్ణార్జునరావ్ ఏపూరి రాజారావు ఎక్కిరాల శ్రీనివాసరావు గొలమందల విజయ్ మేడ సంపత్ కొత్త వెంకటేశ్వరరావు నల్లమోతు శ్రీనివాసరావు మెరుగు కృష్ణ ఆది శ్రీకాంత్ అతావుల్లా మహేష్ రఫీ శేషగిరి పీవీ నరసింహారావు గద్వాల్ రవీందర్ సూతగాని శ్రీకాంత్ వీరారెడ్డి అక్కిసెట్టి రవితేజ లక్ష్మీవాస్ ధర్మపురి రవితేజ పార్టీ బండ్ల మహేష్ ఆ దూరి ప్రేమ్ ఇజ్జ గాని మురళి దినేష్ నాగరాజు చింతల వసంతరావు పగడాల వెంకట కృష్ణ సాయి కృష్ణ హరి వెంకట్ మోదుగు వినోద్ నాగేశ్వరరావు గులమందల బాబు రిజ్వాన్ రేజర్ల నాగరాజు కాకటి వినోద్ మోదుగు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కలవలనాగారంలో 700 లీటర్ల పులియపెట్టిన బెల్లం పానకం ధ్వంసం చేసిన

ఎక్సైజ్ శాఖ అధికారులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలివార్త) : కరకగూడెం మండలం కలవలనాగారం గ్రామంలో మణుగూరు ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించామని మణుగూరు ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు. తెలిపారు.ఈ సందర్భంగా కల్వల నాగారం వాగు ఒడ్డున అక్రమంగా పులియపెట్టిన 700 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమంగా పులియపెట్టిన బెల్లం పానకాన్ని తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో మణుగూరు ఎస్సై విజయభాస్కర్,శిక్షణ ఎస్సై వేణు, సిబ్బంది నాగరాజు,రామకృష్ణ, రమేశ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు: ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు,నాటుసారాయి తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని మరియు నాటుసారా తయారీ కి అవసరమయ్యే ముడి సరకులు అమ్మేవారిపైనా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్‌కు గౌడ సంఘం నాయకుల సన్మానం

అంచెలంచెలుగా ఎదిగి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి : మిద్దెల మల్లేష్ గౌడ్



వలిగొండ । నవంబర్ 11 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో రామన్నపేట కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్న దంతూరి సత్తయ్య గౌడ్‌ను అఖిల భారత గౌడ సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం అఖిల భారత గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. దంతూరి సత్తయ్య గౌడ్ న్యాయరంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తన వృత్తిపరమైన నైపుణ్యం, అంకితభావంతో భవిష్యత్తులో అంచెలంచెలుగా అభివృద్ధి చెంది మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన సాధిస్తున్న ప్రగతి గౌడ సామాజిక వర్గానికి గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గౌడ కులం పేరు ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపజేయాలని మిద్దెల మల్లేష్ గౌడ్‌తో పాటు సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం మహిళా విభాగం జాతీయ కార్యదర్శి చింతలూరి దీపా దేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయనంపల్లి శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండాల దశరథ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి రాములు గౌడ్, జువ్వగోని శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ మీడియా విభాగం కో-కన్వీనర్ సూరగౌని నవీన గౌడ్ తదితరులు పాల్గొని దంతూరి సత్తయ్య గౌడ్‌కు అభినందనలు తెలిపారు.

చౌటుప్పల్ కోర్టునూతన జడ్జిగా గౌస్ పాషా



చౌటుప్పల్,నవంబర్11(తొలివార్త): చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా ఎండి.గౌస్ పాషా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికి, సన్మానించారుఅనంతరం నూతన జడ్జి మాట్లాడుతూ.. కక్షిదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని న్యాయవాదులకు సూచించారు.అలాగే నూతన చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్,ప్రధాన కార్యదర్శి పడమటి మహేశ్వర్ రెడ్డి,సహాయ కార్యదర్శి మక్తల నరసింహ,అల్లి స్వాతి,దేశబోయిన శ్రీశైలం,నకిరేకంటి జ్యోతి,ఖయ్యూం పాషా,పిల్లలమర్రి కిరణ్,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం,ఊడుగు శ్రీనివాస్ గౌడ్,ఎలమోని శ్రీనివాస్, న్యాయవాదులు సతిరెడ్డి,జిల్లా రమేష్, పాల పరమేష్, భరత్, చామట్ల జంగయ్య, మల్లికార్జున్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు

భద్రాచలంలో ఆదివాసీ మహనీయుల

విగ్రహాల ప్రతిష్ఠాపనకు కీలక నిర్ణయం

సర్పంచ్ పూనెం కృష్ణ ఆదివాసి నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 11 (తొలివార్త): భద్రాచలంలో ఈరోజు సాయంత్రం 5:45 గంటలకు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ అధ్యక్షతన అందుబాటులో ఉన్న ఆదివాసీ సంఘాల నాయకులు, పెద్దల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఆదివాసీ వీరుడు కోయ బెబ్బులి సోయం గంగులు విగ్రహాన్ని అంబేద్కర్ సెంటర్ వద్ద, ఆదివాసీ యోధుడు భగవాన్ బిర్సా ముండా విగ్రహాన్ని రెండవ వంతెన గోదావరి పాయింట్ వద్ద ప్రతిష్ఠించాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఆదివాసీ మహనీయుల త్యాగాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో ఆదివాసీ పెద్దలు, నాయకులు కుంజా ధర్మారావు, పూనెం వీరభద్రం, గుండు శరత్, తెల్లం రమణయ్య, పాయం రవివర్మ, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా

కలిసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చ



వలిగొండ । నవంబర్ 11 (తొలి వార్త) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రితో భువనగిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే చర్చించినట్లు తెలిసింది. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యతా పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అలాగే నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం, నిధుల మంజూరు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి, భువనగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

చంద్రబాబుపై కేసులు సీబీఐకి అప్పగించాలన్న పిల్‌పై ముగిసిన వాదనలు

చంద్రబాబు, మంత్రి నారాయణ తదితరులపై వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నమోదుచేసిన కేసుల దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఎసైన్డ్ భూములు, ఫైబర్‌గ్రిడ్, నైపుణ్యాభివృద్ధి సంస్థ, మద్యం, ఉచిత ఇసుక విధానంపై అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ తదితరులపై వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నమోదుచేసిన కేసుల దర్యాప్తును సీఐడీ నుంచి సీబీఐ, ఈడీకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబు, నారాయణ తదితరులపై నమోదు చేసిన కేసుల దర్యాప్తును సీఐడీ నుంచి సీబీఐ, ఈడీకి బదిలీ చేయాలని కోరుతూ స్వర్ణాంధ్ర తెలుగు డైలీ ఎడిటర్, విజయవాడకు చెందిన కె.బాలగంగాధర తిలక్ 2024లో హైకోర్టులో పిల్ వేశారు. స్కిల్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ఉండవల్లి అరుణ్‌కుమార్



మరో పిల్ వేశారు. ఈ నెల 5న ఈ వ్యాజ్యాలపై వాదనలు జరిగాయి. కేసుల సమాచారాన్ని పట్టిక రూపంలో ఇవ్వాలని సీఐడీ న్యాయవాదులకు ధర్మాసనం సూచిస్తూ విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సీఐడీ తరఫున న్యాయవాదులు అనూరాగ్ అహ్లువాలియా, ఉన్నం అఖిల్?లు వాదనలు వినిపించారు. కేసుల వివరాలను పట్టిక రూపంలో కోర్టు ముందు ఉంచామన్నారు. మొత్తం ఏడు కేసులలో ఆరు కేసులకు సంబంధించిన ఫిర్యాదుదారులు కేసుల మూసివేతకు నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇచ్చారని చెప్పారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఫిర్యాదుదారుడు, వైఎస్సార్సీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి తప్ప ఇంకెవరూ ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేయలేదని తెలిపారు. విజయవాడ ఏసీబీ కోర్టు ప్రొటెస్ట్ పిటిషన్‌ను కొట్టేయడంతో ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆళ్ల రామకృష్ణారెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేశారన్నారు. అది సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. ఈ కేసులతో సంబంధం లేని మూడో పక్షానికి చెందిన వ్యక్తులు సీఐడీ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన తుది నివేదికలు, కేసులపై విచారణలను మూసివేస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు వేశారని పేర్కొన్నారు. పిటిషనర్ తిలక్ తరఫున న్యాయవాది సుమన్ వాదనలు వినిపించారు. కేసుల ఉపసంహరణ కోసం ఎన్‌వోసీలు ఇచ్చిన వారిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులే ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆధీనంలో వారు పనిచేస్తున్నందున ఎన్‌వోసీలు ఇచ్చారని చెప్పారు. పలు తీర్పులను ధర్మాసనానికి అందజేశారని పేర్కొన్నారు.

తిరుమలలో 21 'స్మార్ట్' బస్టాప్‌లు ఏర్పాటుకు ముందుకొచ్చిన రేమండ్ గ్రూప్

తిరుమలలో 'స్మార్ట్' బస్టాప్‌లను అభివృద్ధి చేసేందుకు రేమండ్ గ్రూప్ ముందుకు వచ్చింది. కొండపై 21 ప్రాంతాల్లో బస్టాప్‌లు నిర్మించేందుకు టీటీడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తిరుమల కొండపై ఉచిత 'ధర్మరథం' షటిల్ బస్సుల కోసం వేచి ఉండే భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కార్పొరేట్ సంస్థ 'రేమండ్ గ్రూప్', ఈ షటిల్ బస్సులు తిరిగే మార్గాల్లో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 21 'స్మార్ట్' బస్సు స్టాపులను నిర్మించేందుకు ముందుకు వచ్చింది.

ప్రాజెక్టు ముఖ్యాంశాలు

నిర్మాణ ప్రణాళిక: టీటీడీ రవాణా విభాగం అధికారులు మొత్తం 21 ప్రాంతాల్లో ఈ స్టాపులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉన్న 5 షెల్టర్లను ఆధునీకరించడంతో పాటు, మరో 16 కొత్త బస్సు స్టాపులను నిర్మిస్తారు. మూడు దశల్లో పనులు: ఈ ప్రాజెక్టును మూడు దశల్లో పూర్తి చేయనున్నారు. మొదటి దశలో రద్దీ ఎక్కువగా ఉండే రాంభగీచ, లేపాక్షి జంక్షన్ సహా మరో కీలక ప్రాంతంలో మెరుగైన సౌకర్యాలతో కూడిన పెద్ద బస్టాప్‌లను నిర్మిస్తారు. మిగిలిన వాటిని తర్వాతి రెండు దశల్లో అందుబాటులోకి తెస్తారు. ఆధారిత డిజైన్: టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు ఇప్పటికే 'ఆధారిత' బస్టాప్ నమూనాను రేమండ్ గ్రూప్‌కు అందజేశారు. ప్రస్తుతం బహిరంగ ప్రదేశాల్లో వేచి ఉంటున్న భక్తులకు, ఈ కొత్త షెల్టర్ల ద్వారా ఎండ, వర్షాల నుంచి పూర్తి ఉపశమనం కలగనుంది. 'వెంకటాద్రి' యాప్‌తో అనుసంధానం: ఈ స్మార్ట్ బస్టాప్‌లు సాంకేతికతకు అధిక ప్రాధాన్యతనిస్తాయి. ప్రతి స్టాప్ వద్ద ఒక ప్రత్యేకమైన 'స్మార్ట్' క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. ఇది ఇప్పటికే ఉన్న 'వెంకటాద్రి' యాప్‌తో అనుసంధానించారు. భక్తులు తమ మొబైల్ ఫోన్‌లతో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా, కింది సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. ధర్మరథం బస్సుల పూర్తి రూట్ మ్యాప్. తదుపరి బస్సు



స్టాప్‌కు చేరుకునే కచ్చితమైన సమయం. తాము వెళ్లాల్సిన గమ్యస్థానానికి చేరుకోవడానికి పట్టే సమయం అంచనా. ఈ నూతన ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే తిరుమలలో భక్తుల రవాణా ప్రయాణం మరింత సులభతరం, సురక్షితం కానుంది.

3 దశల్లో పల్లె పోరు ఈనెల 13న నోటిఫికేషన్లు

రాష్ట్రంలో 13,171 పంచాయతీలకు మూడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈనెల 13న రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. ఏపీలో 13,171 పంచాయతీలకు మూడు దశల్లో పోలింగ్ నిర్వహణకు ఈ నెల 13న రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నోటిఫికేషన్లు ఇవ్వనుంది. ఈ నెల 26, 29, డిసెంబర్ 2న మూడు దశల్లో వీటిని పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి దశ ఎన్నికల వరకే 13న నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం తొలుత నిర్ణయం తీసుకుంది. మిగిలిన రెండు దశల పోలింగ్‌కు 16, 19 తేదీల్లో నోటిఫికేషన్లు జారీ చేయాలని భావించింది. అయితే తాజా నిర్ణయం ప్రకారం 13న మూడు దశల పంచాయతీల పోలింగ్‌కూ ఒకేసారి నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు. మరోవైపు తొలి దశలో పంచాయతీలతో పాటు పెండింగ్‌లోని 23 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న కసరత్తు కొలిక్కి వచ్చింది. మొదటి దశలో ఏయే పంచాయతీలకు పోలింగ్ నిర్వహించాలన్నది కలెక్టర్లు ఎస్ఈసీకి ప్రతిపాదనలు చేశారు. 23 పట్టణ స్థానిక సంస్థలతో కలిపి పోలింగ్ నిర్వహించనున్నందున,



తొలి దశలో పంచాయతీల సంఖ్య సాధ్యమైనంత తక్కువ ఉంటే మేలని కలెక్టర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మిగతా పంచాయతీలకూ మరో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించేలా నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘానికి సూచిస్తున్నారు. రేపు ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ : మూడు దశల్లో పంచాయతీల్లో పోలింగ్ నిర్వహణకు సన్నద్ధతపై చర్చించేందుకు రేపు (గురువారం) కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) పునేఠా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 30 పంచాయతీలకు ఎన్నికలు లేనట్లే : మరోవైపు తిరుపతి జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు న్యాయపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. వివిధ గ్రామ పంచాయతీల విలీనం, విభజనలకు సంబంధించి న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో 30 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం లేదు. ఈ మేరకు మంగళవారం నాడు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ జాబితాలో శ్రీకాళహస్తి, వడమాలపేట, కోడూరు, పుల్లంపేట, చంద్రగిరి, కేవీబీపురం, పాకాల, బాలాయపల్లి, డక్కిలి, రామ చంద్రాపురం తదితర మండలాల్లోని పంచాయతీ లున్నాయి. గతంలో గ్రామాల విలీనం, పంచాయతీల విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటు తదితర అంశాలపై జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కొన్ని పంచాయతీల పరిధి మార్పులు, మరికొన్ని గ్రామాలను ఇతర పంచాయతీల్లో విలీనం చేయడంపై వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మొత్తం 30 పంచాయతీల్లో 280 వార్డులు, 280 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది.

వెబ్‌ల్యాండ్‌లోకి చొరబడ్డారు 70 ఎకరాలు తారుమారు చేశారు

వెబ్‌ల్యాండ్ రికార్డుల ట్యాంపరింగ్ ముఠా గుట్టును సీఐడీ రట్టు చేసింది. ఈ మేరకు అక్రమాలకు పాల్పడ్డ నలుగురిని అరెస్ట్ చేసింది. వెబ్‌ల్యాండ్ రికార్డుల ట్యాంపరింగ్ చేస్తూ కోట్ల విలువైన భూములను ఇతరుల పేరిట మార్చేస్తున్న నలుగురు సభ్యుల ముఠా ఆగడాలకు సీఐడీ అడ్డుకట్ట వేసింది. వీరంతా దాదాపు రూ.50 లక్షలు వసూలు చేసి సుమారు 70 ఎకరాలకు సంబంధించిన 30 రికార్డులను మార్చేసినట్లు ప్రాథమికంగా గుర్తించింది. ఈ కుంభకోణం ద్వారా లబ్ధిపొందిన మిగతా వారిని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగిస్తోంది. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం ఇండ్లచెరువు, పడమరలక్ష్మీపురం గ్రామాల పరిధిలోని 6.65 ఎకరాలకు సంబంధించి వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో అసాధారణ స్థాయిలో అనధికారిక మార్పులు జరిగాయంటూ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం ఇచ్చిన ఫిర్యాదుపై సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసింది. పడమరలక్ష్మీపురానికి చెందిన ప్రధాన నిందితుడు వడ్లమూడి ఏడుకొండలు తన కుటుంబానికి చెందిన భూముల వెబ్‌ల్యాండ్ రికార్డులను తన తండ్రి వడ్లమూడి వెంకటేశ్వర్లు పేరిట మార్చాలని భావించారు. ఇందుకోసం తన సమీప బంధువు గుండపనేని వెంకటేశ్వర్లును సంప్రదించారు. ఆయన పురపాలక శాఖ కమిషనరేట్‌లో పొరుగు సేవల ప్రాతిపదికన డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసే తన చిన్ననాటి స్నేహితుడు వేముల వెంకటరావు అలియాస్ వెంకట్‌ను పరిచయం చేశారు. వడ్లమూడి ఏడుకొండలుకు వెంకట్ ద్వారా అన్న క్యాంటీన్ ప్రాజెక్టులో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేసే షేక్ బాషా, ఆయన ద్వారా విజయవాడ నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్-(ఎన్ఐసీ) పొరుగు సేవల ప్రాతిపదికన జూనియర్ డెవలపర్‌గా పనిచేసే సాయికుమార్ పరిచయమయ్యారు. సాయికుమార్‌కు వెబ్‌ల్యాండ్ డేటాబేస్ యాక్సెస్ ఉంది. ఏడుకొండలు, వెంకటేశ్వర్లు ఇతరుల పేరిట ఉన్న భూముల వివరాలను గుర్తించి వెంకట్‌కు అందించేవారు. ఆ భూములను ఎవరి పేరిట మార్చాలో వివరించేవారు. ఆ సమాచారాన్ని వెంకట్, బాషాకు చేరవేసేవారు. ఆయన సాయికుమార్ ద్వారా వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పులు చేయించేవారు. ఎన్ఐసీలో సీనియర్ అధికారిగా పనిచేసే జీవీఎస్ఆర్ శర్మ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను ఆయనకు తెలియకుండా సాయికుమార్ అక్రమంగా వినియోగించేవారు. నిర్ణీత దరఖాస్తు, పరిశీలన, రెవెన్యూ ఆమోదం వంటి ప్రక్రియలన్నింటినీ బైపాస్ చేసేసి వెబ్‌ల్యాండ్ డేటాబేస్‌లో మార్చేసేవారు. ప్రతిగా షేక్ బాషా భార్య అమీనా ఫోన్ నుంచి ఎప్పటికప్పుడు సాయికుమార్‌కు నగదు జమయ్యేది. ఈ ఏడాది ఆగస్టులో రూ.50,000లు, సెప్టెంబర్‌లో రూ.25,000లు చెల్లించినట్లు సీఐడీ



తేల్చింది. వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేశాక తహసీల్దార్ కార్యాలయ రికార్డుల్లో ఎలాంటి మ్యుటేషన్ (ప్రొసీడింగ్స్), మంజూరు ఉత్తర్వులు లేకుండానే ఆన్‌లైన్ రికార్డుల్లో కొత్త పట్టాదారుల పేర్లు ప్రత్యక్షమయ్యాయి. సాయికుమార్‌కు డబ్బులిస్తానని ఆశ చూపించడంతో పాటు అతని స్నేహితులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాషా ఈ అక్రమాల ఊబిలోకి దించాడు. వెబ్‌ల్యాండ్ డేటాబేస్ ట్యాంపరింగ్ ఏడుకొండలు కుటుంబ భూములకే పరిమితం కాలేదు. మరికొంతమంది వ్యక్తులు, గ్రామాలకు చెందిన భూముల వివరాల్ని కూడా ట్యాంపరింగ్ చేశారు.

రూ.కోట్ల విలువైన ఫాక్స్‌సాగర్ భూములు అన్యాక్రాంతం పునరుద్ధరణకు రంగంలోకి దిగిన హైడ్రా


జీడిమెట్లలో రూ.కోట్ల విలువైన ఫాక్స్‌సాగర్ చెరువు స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. ప్రస్తుతం ఈ చెరువు పునరుద్ధరణకు హైడ్రా రంగంలోకి దిగింది. వేలాది మంది ప్రజలకు తాగు నీటిని అందించే జీడిమెట్ల చెరువు (ఫాక్స్ సాగర్) మరో హుస్సేన్ సాగర్‌గా మారింది. భూ కబ్జా రాయుళ్లతో అవినీతి అధికారులు కలిసి చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోనే నిర్మాణాలు చేపట్టారు. 2014 తర్వాత కూడా రూ.కోట్ల విలువ చేసే చెరువు స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. ప్రస్తుతం ఫాక్స్ చెరువును పునరుద్ధరించేందుకు హైడ్రా రంగంలోకి దిగింది. ఆక్రమణలను తొలగించడమే ప్రధాన సవాల్‌గా మారింది.

1897 నాటి చెరువు

మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలోకి వచ్చే జీడిమెట్ల చెరువును 1897లో నాటి నిజాం పాలకులు నిర్మించారు. అప్పటి బ్రిటీష్ అధికారి కొలినల్ ఆర్.ఈ.ఫాక్స్ దీనిని ఆధునికీకరించిన తర్వాత దీనికి ఫాక్స్ సాగర్ అనే పేరు ఏర్పడింది. ఈ చెరువు దూలపల్లి, జీడిమెట్ల, కొంపల్లి గ్రామాల మధ్య విస్తరించి ఉంది. ఈ మూడు గ్రామాలకు చెందిన సుమారు 453 ఎకరాలు పట్టా భూములు ముంపులో ఉన్నాయి. వర్షాకాలం తర్వాత ముంపు తగ్గితే రైతులు పంటలు పండించేవారు. కాలక్రమంలో చెరువు బఫర్ జోన్ మొత్తం రియల్ ఎస్టేట్‌గా మారింది. అధికారికంగా 52.34 ఎకరాలు ఉండగా, వంద ఎకరాలకు పైగా వెంచర్లు, పలు గోదాములు వెలిశాయి.

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా

చెరువు భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే రియల్ ఎస్టేట్‌కు తమ పూర్తి సహకారం అందించారు. 2014 తర్వాత చెరువు నీటి మట్టాన్ని 38 అడుగుల నుంచి 20 అడుగులకు తగ్గించారు. దీంతో ముంపు ప్రాంతం తగ్గి ఆ ప్రాంతాల్లో పలు



వెంచర్లు వేశారు. 2020లో భారీ వరదను దిగువకు విడుదల చేసేందుకు ఏకంగా గేట్లనే ధ్వంసం చేశారు. నీరు లేకపోవడంతో పట్టా పేరుతో ఇబ్బడి ముబ్బడిగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. వాస్తవానికి ఈ ప్రాంతం (ఎఫ్‌టీఎల్) 22ఏలో చేర్చాల్సి ఉన్నప్పటికీ ఆ పని జరగలేదు. కానీ ఎడాపెడా రిజిస్ట్రేషన్లు మాత్రం జరిగాయి.

చెరువు మధ్యలో కట్ట నిర్మాణం

2018లో చెరువు ఆధునికీకరణ పనుల పేరుతో రూ.44 కోట్లు మంజూరు చేశారు. కొంతమంది ప్రయోజనాల కోసం గత ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ అధికారులే చెరువు మధ్యలో కట్టను నిర్మించారు. సరిహద్దులు ముందుకు జరిపి సిమెంట్ రోడ్డు వేశారు. ఈ ప్రాంతంలోనే మాజీ మంత్రి 37 ఎకరాలు ఆక్రమించారని హైడ్రా గుర్తించింది. ఇటీవల సిమెంట్ రోడ్డును ధ్వంసం చేసింది. మరో న్యాయవాదికి చెందిన ఫామ్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. సరిహద్దులు చెరిపేసిన అధికారులపై మాత్రం ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం.

వాటిపై సంయుక్త సర్వే

2014కు ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా చెబుతోంది. 2014-2023 మధ్య కాలంలో చాలా నిర్మాణాలు వచ్చాయి. గోదాములు ఎక్కువగా నిర్మాణం చేశారు. ఇటీవల జరిపిన సర్వేలో దాదాపు 150 ఎకరాలకు పైగా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలో జాయింట్ సర్వే చేయాలని నిర్ణయించి హైడ్రా ముందుకు కదిలింది. దీనిలో రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

చెరువు విస్తీర్ణం వివరాలు ఇలా

విస్తీర్ణం : 519 ఎకరాలు బఫర్ జోన్ : 52.34 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధి : 482.24 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్రభుత్వ భూమి : 16.30 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టా : 453 ఎకరాలుచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు : దాదాపు 150 ఎకరాలకు పైగా! రూ.189 కోట్లతో ఫాక్స్‌సాగర్ ఆధునీకీకరణ పనులు జీడిమెట్లలోని ఫాక్స్‌సాగర్ చెరువును హైడ్రా రూ.189 కోట్లతో ఆధునీకీకరించనున్నట్లుగా ప్రకటించింది. ఇందుకోసం ముందుగా సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించనుంది. దూలపల్లిలో పెద్దల ఆక్రమణలను తొలగిస్తారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గుట్టుగా సంయుక్త సర్వే (జాయింట్ సర్వే) చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. 2014లో హెచ్ఎండీఏ, నీటి పారుదల శాఖ సంయుక్తంగా సర్వే చేసి 482.24 ఎకరాలుగా ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) నిర్ణయించింది. ప్రస్తుతం ఆ మేరకు రక్షించాలని హైడ్రాను స్థానికులు కోరుతున్నారు.

వరుస ఘటనలతో తెలంగాణ ప్రభుత్వం సీరియస్.. విద్యాసంస్థల్లో సినిమా ప్రమోషన్ల బంద్!



రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో సినిమా ప్రమోషన్లు, ఇతర ప్రైవేట్ కార్యక్రమాలపై నిషేధం విధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇటీవల కొన్ని కళాశాలల్లో జరిగిన ప్రమాదాల్లో విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడంతో ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. విద్యార్థుల భద్రతను గాలికొదిలి, యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కఠినమైన మార్గదర్శకాలు తీసుకురావాలని నిర్ణయించింది. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో సరైన భద్రతా ఏర్పాట్లు లేకుండా నిర్వహించిన దాండియా కార్యక్రమంలో ఒక విద్యార్థిని మరణించగా, పలువురు గాయపడ్డారు. మరో ప్రైవేట్ వర్సిటీలో జరిగిన సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లోనూ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, విద్యా ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వం విద్యాశాఖను ఆదేశించింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం.. క్యాంపస్‌లను కేవలం విద్య, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలి. సినిమా ప్రమోషన్లు, ఇతర వాణిజ్య కార్యక్రమాలను పూర్తిగా నిషేధించనున్నారు. ఒకవేళ పెద్ద ఎత్తున క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, హాజరయ్యే వారి సంఖ్య, భద్రతా ఏర్పాట్ల గురించి ముందుగానే పోలీసు, అగ్నిమాపక శాఖలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థల యాజమాన్యాలపై భారీ జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకోనున్నారు. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల భద్రతను విస్మరించి, వాణిజ్య ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయన్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ సైతం విద్యార్థుల భద్రతపై ప్రభుత్వానికి ఓ నివేదిక సమర్పించారు. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి.

హైదరాబాద్‌కు మరో మణిహారం.. ప్రారంభానికి సిద్ధమైన తమ్మిడికుంట చెరువు



హైదరాబాద్ నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంలో భాగంగా మరో ముందడుగు పడింది. మాదాపూర్ హైటెక్ సిటీ ప్రాంతంలోని చారిత్రక తమ్మిడికుంట చెరువుకు కొత్త శోభ సంతరించుకుంది. పునరుద్ధరణ పనులు పూర్తి చేసుకున్న ఈ చెరువును తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. చెరువు అభివృద్ధికి ఆయన తనవంతు సహకారం అందించిన సంగతి తెలిసిందే. హైటెక్ సిటీలోని శిల్పారామం సమీపంలో ఉన్న ఈ చెరువు, ఒకప్పుడు ఆక్రమణలు, చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలతో పూర్తిగా కుంచించుకుపోయింది. దీని పునరుద్ధరణ బాధ్యతలను 'హైడ్రా' చేపట్టింది. చెరువులో పేరుకుపోయిన సుమారు 30,000 ట్రక్కుల పూడిక, వ్యర్థాలను తొలగించి లోతు పెంచారు. ఫలితంగా చెరువు నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగింది. పునరుద్ధరణలో భాగంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు అనేక సౌకర్యాలు కల్పించారు. చెరువు చుట్టూ సుమారు 1.6 కిలోమీటర్ల పొడవైన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా, ఆహ్లాదకరమైన ల్యాండ్‌స్కేపింగ్ వంటివి ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగడంతో పాటు వర్షాకాలంలో వరద ముంపు సమస్యకు కూడా పరిష్కారం లభించనుంది. హైదరాబాద్‌లో 'హైడ్రా' తొలి దశలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనుల్లో తమ్మిడికుంట ఒకటి అని అధికారులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఇదే వేదికపై తమ్మిడికుంట చెరువుతో పాటు రామాంతపూర్‌లోని పెద్ద చెరువు అభివృద్ధి పనుల వల్ల నిరాశ్రయులైన 34 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సీఎం తన చేతుల మీదుగా అందజేయనున్నారు.

అనంతసాగర్ చెరువులో మొసళ్ల సంచారం.. భయాందోళనలో స్థానికులు



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ చెరువులో మొసళ్ల సంచారం స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. చెరువు పరిసరాల్లో తరచూ మొసళ్లు కనిపిస్తుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మంగళవారం నాడు కూడా చెరువు నడిబొడ్డున ఉన్న ఒక మట్టి దిబ్బపై మొసలి సేదతీరుతూ కనిపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుమారు వారం రోజుల క్రితం కూడా చెరువు సమీపంలోని రోడ్డుపై ఒక మొసలి వెళ్లడాన్ని వాహనదారులు, గ్రామస్తులు గమనించారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో తిరగాలంటేనే ప్రజలు హడలిపోతున్నారు. ఈ చెరువు వద్దకు రైతులు తమ పశువులను నీటి కోసం తోలుకెళుతుంటారు. అలాగే నిత్యం గ్రామస్తుల రాకపోకలు కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఎటువైపు నుంచి మొసలి దాడి చేస్తుందోనని పశువుల కాపరులు, స్థానికులు తీవ్ర భయంతో గడుపుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి దాడులు గానీ, ప్రమాదాలు గానీ జరగనప్పటికీ.. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. మొసళ్లు నీటిలో నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి సైతం సంచరిస్తుండటం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితిపై అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. చెరువులో ఉన్న మొసళ్లను సురక్షితంగా పట్టుకుని, వాటిని సమీపంలోని మంజీరా నదిలోకి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటేనే తమకు, తమ పశువులకు రక్షణ ఉంటుందని స్థానిక రైతులు కోరుతున్నారు.

అసోంలోని దిగారు రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పిన కోల్‌కతా-సైరంగ్ ఎక్స్‌ప్రెస్



అసోంలో ఈ ఉదయం ఓ రైలు పట్టాలు తప్పిన ఘటనలో ప్రయాణికులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కోల్‌కతా నుంచి మిజోరాం వెళ్తున్న కోల్‌కతా-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 13125) బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గువాహటి శివార్లలోని కామరూప్ మెట్రోపాలిటన్ జిల్లా పరిధిలో గల దిగారు రైల్వే స్టేషన్ సమీపంలో ఉదయం దాదాపు 6.54 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. మరో రైలుకు మార్గం సుగమం చేసే క్రమంలో కోల్‌కతా-సైరంగ్ ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్‌లోకి తీసుకుంటుండగా, లోకో పైలట్ వేగాన్ని నియంత్రించలేకపోయారని రైల్వే వర్గాలు తెలిపాయి. దీని ఫలితంగా ఇంజిన్‌తో పాటు ఐదు బోగీలు పట్టాలు తప్పినట్లు ఈశాన్య సరిహద్దు రైల్వే అధికారిక ప్రకటనలో పేర్కొంది. అయితే ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు స్పష్టం చేశారు. కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా, వారికి ప్రాథమిక చికిత్స అందించినట్టు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. రైలులో చిక్కుకున్న ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ రైలును సిద్ధం చేశారు. ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా
ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు





సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్‌మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్‌మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటిషీయన్లు. రోజ్‌మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

1 / 5

రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్‌మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్‌మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

2 / 5

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్‌మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్‌మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

3 / 5

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్‌మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్‌మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్‌మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్‌మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది



ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?
వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..



ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.


వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం

ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!



థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?

సాల్టెడ్ నట్స్

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

కాల్చిన చేపలు

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

పాల ఉత్పత్తులు

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

గుడ్లుజి

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

క్యాబేజీ, బ్రోకలీ

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, బ్రైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

పండ్లు

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిధులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

తయారీ విధానం:

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.

2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.

3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.

4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.

5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.

6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.

7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..



పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా?
ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

భారీగా తగ్గిన సన్న వడ్ల ధరలు.. బియ్యం ధరలు మాత్రం తగ్గడం లేదు..!

రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు భారీగా పెరిగాయి. మంచి రకం సన్న బియ్యం కిలో రూ.80 నుంచి రూ.90 పలుకుతున్నాయి. అయితే తాజాగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బియ్యం ధరలకు గరిష్ట పరిమితులు విధించింది. బియ్యం కిలో గరిష్ట ధర రూ.66గా నిర్ణయించగా.. , తెలంగాణ సోనా బియ్యం కిలో రూ.74, బియ్యం కిలో గరిష్ట ధర రూ.79గా నిర్ణయించింది. కిలో రూ.79 అయినా ఎక్కువగానే ధరలు ఉన్నాయి. బియ్యం ధరలు భారీగా ఉన్న నేపథ్యంలో సన్న వడ్లకు డిమాండ్ వస్తుందని అందరు రైతులు ఆనంద పడ్డారు. మొదట్లో సన్న వడ్లకు మంచి ధరే వచ్చింది. కానీ ఆ తర్వాత వ్యాపారులు సిండికేట్ అయి ధరలు భారీగా తగ్గించారు. మొన్నటి వరకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు పలికిన సన్నవడ్లు ఇప్పుడు కొన్నిచోట్ల రూ.2,500కే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వడ్ల రేట్లు పెరిగాయనే సాకుతో సన్నబియ్యాన్ని కిలో రూ.98 దాకా తీసుకెళ్లిన వ్యాపారులు, ఇప్పుడు వడ్ల రేట్లు తగ్గినా బియ్యం ధరలు మాత్రం తగ్గించడం లేదని చెబుతున్నారు. వ్యాపారులు, మిల్లర్ల సిండికేట్ ఉచ్చులో పడి అటు రైతులు, ఇటు వినియోగదారులు నష్టపోతున్నారు. సీజన్ ప్రారంభంలో సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.4 వేల నుంచి రూ.5 వేల దాకా రేటు పెట్టడంతో రైతులు ఆనంద పడ్డారు. కానీ వారి ఆనందం ఎంతో కాలం నిలవలేదు. రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో రైతు భరోసా..! మిల్లర్లు, వ్యాపారులు హార్వెస్టర్ యజమానుల ద్వారా ముందే సమాచారం సేకరించి, గ్రామాల్లో ఏజెంట్లను పెట్టి, అడ్వాన్సులు ఇచ్చి మరీ పొలాల దగ్గరే పచ్చి ధాన్యం కొనుగోలు చేశారు. అదే సమయంలో ఎల్‌నినోతో ఈసారి వరి దిగుబడి తగ్గుతుందని, సన్నబియ్యం కొరత వస్తుందని భయాందోళనలు రేకెత్తించి, ఉన్న బియ్యాన్ని బ్లాక్ చేసి కిలో రూ.90 నుంచి రూ.98 వరకు పెంచారు. అనుకున్నట్లు బియ్యం రేట్లు పెంచుకున్నాక, ఇప్పుడు సిండికేట్‌గా మారి వడ్ల రేట్లు తగ్గిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పలు జిల్లాల్లో సన్నవడ్లను క్వింటాల్‌కు రూ.2,900 నుంచి రూ.3,200కే కొనుగోలు చేస్తున్నారు. ఐకేపీ



సెంటర్లో సన్న బియ్యం అమ్మితే రూ.2400 వరకు మాత్రమే వస్తాయి. ఆ తర్వాత రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుంది. బోనస్ వస్తుందో రాదో అనే భయంతో రైతులు సన్న వడ్లను రూ.2900 అమ్ముకుంటున్నారు. బియ్యానికి ముడిసరుకైన వడ్ల రేట్లు తగ్గుతున్నా, సన్నబియ్యం మాత్రం రకాన్ని బట్టి కిలో రూ.90 నుంచి రూ.98కే విక్రయిస్తున్నారు. బియ్యం రేట్లు పెంచి పాత స్టాక్‌పైనా అడ్డగోలు లాభాలు గడించిన వ్యాపారులు, మిల్లర్లు ఇప్పుడు రైతుల నుంచి కొనే వడ్ల రేట్లను తగ్గించడం అన్యాయమని వాపోతున్నారు. బియ్యం రేట్లు పెరగడానికి, వడ్ల రేట్లు తగ్గడానికి సిండికేటే కారణమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

స్టార్ హెల్త్ లో వాటా కొనుగోలుకు హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్‌కు ఐఆర్డీఏఐ గ్రీన్ సిగ్నల్

హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీలో వాటా కొనుగోలు చేసే ప్రతిపాదనకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపిందని స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఎక్స్చేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ ఇప్పటికే కలిగి ఉన్న 4.49% వాటాను కలిగి ఉంది. ఇప్పుడు దాని చెల్లింపు వాటా మూలధనంలో 9.99% వరకు కొనుగోలు చేయనుంది. ఈ ఆమోదంతో, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ పథకాలు తమ ఉమ్మడి వాటాను ప్రస్తుత స్థాయి నుంచి 5.50 శాతం పెరుగుతుంది. నవంబర్ 9 నాటి ఒక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో అదే రోజు జారీ చేసిన ఒక లేఖ ద్వారా బీమా నియంత్రణ సంస్థ తన ఆమోదాన్ని మంజూరు చేసిందని స్టార్ హెల్త్ తెలిపింది. కంపెనీ చెల్లింపు మూలధనంలో 9.99% (ప్రస్తుత పెట్టుబడి అయిన 4.49%తో సహా) వరకు కంపెనీ ఈక్విటీ షేర్లను హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ పథకాలు కొనుగోలు చేయడానికి ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా 09 నవంబర్ 2026 నాటి లేఖ ద్వారా ఆమోదం తెలిపిందని స్టార్ హెల్త్ ప్రకటించింది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వారి లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్ రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 30 ప్రకారం బీమా సంస్థ ఈ వివరాలను వెల్లడించింది. బంగారం ధరలు తగ్గాయని సంబర పడకండి.. ముందుంది ముసళ్ళ పండుగ అంటున్న కామర్జ్‌బ్యాంక్.. సెప్టెంబర్ 30, 2026తో ముగిసిన త్రైమాసికానికి స్టార్ హెల్త్ వాటాదారులను చూస్తే ఎణఖీజ మ్యూచువల్ ఫండ్ దాదాపు 2.64 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది కంపెనీ ఈక్విటీ మూలధనంలో 4.49 శాతానికి సమానం. సెప్టెంబర్ చివరి నాటికి మ్యూచువల్ ఫండ్‌లు అన్ని కలిపి ఈ బీమా సంస్థలో 10.43% వాటాను కలిగి ఉన్నాయి. స్టార్ హెల్త్ ప్రమోటర్లు కంపెనీలో దాదాపు 58 శాతం వాటాను కలిగి ఉన్నారు. సేఫ్‌క్రాప్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇండియా ఞ్రా 40.17% వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉండగా, దాని తర్వాత సితారా పార్టనర్స్ ఞ్రా 13.29% వాటాతో ఉంది. ఇతర సంస్థాగత పెట్టుబడిదారులలో, ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 4.32% వాటాను కలిగి ఉండగా, బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ 3.31% వాటాను కలిగి ఉంది. స్వతంత్ర ఆరోగ్య బీమా సంస్థ ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత రూ. 265 కోట్ల లాభాన్ని నివేదించింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది దాదాపు రూ. 80 కోట్లుగా ఉండగా, ఇప్పుడు 233% పెరుగుదలను నమోదు చేసింది. దీని సాధారణీకరించిన పన్ను అనంతర లాభం గతేడాదితో పోలిస్తే 70 శాతం పెరిగి రూ. 390 కోట్లకు చేరింది. కంపెనీ అండర్‌రైటింగ్ లాభం గత ఏడాది రూ. 40 కోట్ల నష్టం నుంచి రూ. 99 కోట్లకు మెరుగుపడింది. అండర్‌రైటింగ్ లాభదాయకతలో ఇది వరుసగా ఐదవ త్రైమాసికం మెరుగుదలను సూచిస్తుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చి తత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొను గోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

సర్ఫ్ ఎక్సెల్, రీన్, వీల్ ధరలు భారీగా పెంపు..!

ప్రముఖ ఎఫ్ఎంసీజీ సంస్థ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. తమ కంపెనీకి చెందిన పలు డిటర్జెంట్ వస్తువులపై ధరలను పెంచింది. వ్యయాల ఒత్తిడిని అధిగమించడానికి, లాభాల మార్జిన్‌లను కాపాడుకోవడానికి తన ఉత్పత్తుల ధరలను పెంచింది. ఇందులో భాగంగా సర్ఫ్ ఎక్సెల్, రీన్, వీల్ వంటి ఉత్పత్తుల ధరలను 11 శాతం వరకు పెంచింది. ప్యాక్ పరిమాణాన్ని బట్టి ఈ ధరల పెంపు ఉంటుందని కంపెనీ ప్రకటించింది. కంపెనీ ఒక్కో ఉత్పత్తిపై రూ. 1 నుంచి రూ. 10 వరకు ధరలను పెంచింది. వీటితో పాటు మోతీ గులాబ్ సబ్బు ధరను కూడా కంపెనీ పెంచింది. ప్యాక్ పరిమాణాన్ని బట్టి ధరల్లో మార్పులు ఉన్నాయి. సర్ఫ్ ఎక్సెల్ క్విక్ వాష్ 1 కేజీ ప్యాక్ ధరను రూ. 235 నుండి రూ. 245కి పెంచింది. అలాగే 500 గ్రాముల ప్యాక్ ధరను రూ. 123 నుంచి రూ. 128కి పెంచింది. అదేవిధంగా సర్ఫ్ ఎక్సెల్ ఈజీ వాష్ 1 కేజీ ప్యాక్ ధరను రూ. 5 పెంచి రూ. 172కి చేర్చింది. 500 గ్రాముల ప్యాక్ ధరను రూ. 85 నుంచి రూ. 87కి పెంచింది. సర్ఫ్ ఎక్సెల్ డిటర్జెంట్ కేక్ ధరను రూ. 3 పెంచి రూ. 45కి చేర్చింది. 200 గ్రాముల సబ్బులు కలిగిన నాలుగు ప్యాక్‌ల సెట్ ధరను రూ. 10 పెంచి రూ. 155కి పెంచింది. షాకిచ్చిన అమూల్, నందిని.. నెయ్యి, వెన్న ధరలు భారీగా పెంపు..! వీటితో పాటు రీన్, వీల్ డిటర్జెంట్ల ధరలను కూడా హిందుస్థాన్ యూనిలీవర్ పెంచింది. రీన్ అలా 500 మి.లీ ప్యాక్ ధరను రూ. 90 నుంచి రూ. 95కి చేర్చింది. ఈ ధరల పెంపుతో రీన్ డిటర్జెంట్



పౌడర్ 1 కేజీ ప్యాక్ ధర ఇప్పుడు రూ. 123కి చేరింది. 500 గ్రాముల ప్యాక్ కోసం వినియోగదారులు రూ. 61 చెల్లించాల్సి ఉంటుంది. వీల్ డిటర్జెంట్ పౌడర్ 1 కేజీ ప్యాక్ ధరను రూ. 3 పెంచడంతో అది రూ. 90 నుంచి రూ. 93కి పెరిగింది. అదేవిధంగా దీని 500 గ్రాముల ప్యాక్ ధరను రూ. 46 నుంచి రూ. 47కి చేర్చారు. ఇవి దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల్లో ఎంతో ప్రాచుర్యం పొందిన ఉత్పత్తులుగా ఉన్నాయి. ఈ ప్రముఖ ఎఫ్ఎంసీజీ సంస్థ మోతీ గులాబ్బబ్బు ధరను కూడా పెంచింది. ఈ సబ్బు (150 గ్రాముల ప్యాక్) ధరను రూ. 74 నుంచి రూ. 82కి పెంచింది. అంటే ఇది 10 శాతానికి పైగా పెరిగింది. ముడి పదార్థాలు, ఇతర ఉత్పాదక వ్యయాలు పెరుగుతుండటంతో, వాటి భారాన్ని తట్టుకోవడం ఎఫ్ఎంసీజీ కంపెనీలకు కష్టతరంగా మారిన నేపథ్యంలో ఈ ధరల పెంపును చేపట్టారు. ఉత్పాదక వ్యయాల్లో వచ్చే మార్పులకు అనుగుణంగా కంపెనీ క్రమ పద్ధతిలో ధరలను పెంచుకుంటూ వెళ్తుందని హెచ్‌యుఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ప్రియా నాయర్ గతంలో చెప్పారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రా యాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వ డం కాని, అను మతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూ రిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సై ట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముం దు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసు కోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

లోన్లు తీసుకున్న వారికి షాక్.. భారీగా వడ్డీ రేట్లు పెంచిన ఆ బ్యాంకు..!

ఆర్బీఐ రెపో రేటు పెంచడంతో పలు ఎన్బీఎఫ్సీలు, బ్యాంకులు ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచాయి. కానీ.. ఇంతవరకు లోన్లపై వడ్డీ రేట్లను పెంచలేదు. ఇప్పుడు రుణాల వడ్డీ రేట్లపై బ్యాంకులు దృష్టి సారించాయి. తాజాగా ప్రభుత్వ దిగ్గజ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా రుణగ్రహీతలకు షాక్ ఇచ్చింది. లోన్ వడ్డీ రేట్లను భారీగా పెంచేసింది. వివిధ రుణ కాలపరిమితులపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను ఏకంగా 20 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బ్యాంక్ అధికారికంగా ప్రకటించింది. తాజా లోన్ రేట్ల పెంపుతో బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం మరింత పెరగనున్నాయి. ఈ కొత్త వడ్డీ రేట్లు నవంబర్ 12, 2026 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంక్ ప్రకటించింది. ఒక నెల కాలపరిమితి ఉన్న ఎంసీఎల్ఆర్ 7.95 శాతం నుంచి 8.00 శాతానికి పెంచింది. అలాగే 3 నెలల రేటు 8.30 శాతం నుంచి 8.50 శాతానికి చేర్చింది. 6 నెలల కాలపరిమితి కలిగిన రుణాలు 8.50 శాతం నుంచి 8.70 శాతానికి పెంచింది. ఇక రిటైల్ లోన్లకు అత్యంత కీలకమైన ఒక ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 8.75 శాతం నుంచి 8.85 శాతంగా మార్చింది. అయితే ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ మాత్రం ఎలాంటి మార్పు లేకుండా యథావిధిగా 7.85 శాతాన్నే కొనసాగించింది. ఈ వడ్డీ రేట్ల పెంపు నేరుగా హోమ్ లోన్స్, పర్సనల్ లోన్స్ ప్రభావం చూపనుంది. రూ.10, రూ.20, రూ.50 నోట్లు ఇక దొరకవా.. చిన్న నోట్ల కొరతపై కీలక అప్‌డేట్.. ఎంసీఎల్ఆర్ ఆధారిత లోన్లు తీసుకున్న కస్టమర్లకు.. వారి రీసెట్ తేదీలు వచ్చినప్పుడు వడ్డీ భారంతో పాటు నెలవారీ పెరిగే అవకాశం ఉంటుంది.. లేదంటే లోన్ చెల్లించే కాలాన్ని బ్యాంకులు పొడిగించే అవకాశం ఉంది. అయితే ఆర్బీఐ రెపో రేటు వంటి ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్‌లకు అనుసంధానించబడిన లోన్ తీసుకున్న వినియోగదారులపై మాత్రం ఈ ఎంసీఎల్ఆర్ పెంపు ప్రభావం ఉండదని బ్యాంక్ స్పష్టం చేసింది. తాజాగా వడ్డీ రేట్లను పెంచడానికి అసలు కారణాలను మాత్రం బ్యాంక్ పేర్కొనలేదు. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా కస్టమర్లు వెంటనే తమ లోన్ అగ్రిమెంట్లను, రీసెట్ తేదీలను పరిశీలించుకోవాల్సి అవసరం ఉంది. మిగతా బ్యాంకులు కూడా లోన్లపై వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంది. అయితే ఆర్బీఐ మరోసారి రెపో రేటు పెంచే అవకాశం ఉన్న నేపథ్యంలో బ్యాంకులు వేచి చూస్తున్నాయి. మరోసారి ఆర్బీఐ రెపో రేటు పెంచితే బ్యాంకులు రుణాలపై వడ్డీలు పెంచే అవకాశం ఉంది. మరో పక్క కొన్ని బ్యాంకులు ఇప్పటి వరకు ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచలేదు. ఆర్బీఐ నిర్ణయం తర్వాత ఆ బ్యాంకులు ఫిక్స్ డ్ డిపాజిట్లపై



వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్టీసీ.. పుణ్యక్షేత్రాలకు ఇంటి నుంచి ప్రత్యేక బస్సులు..!



పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. పలు డిపోల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా హైదరాబాద్ వివిధ డిపోలో నుంచి బస్సులు నడపనుంది. ప్రయాణికులు ఎక్కువగా ఉంటే ఇంటి వద్దకే బస్సులు రానున్నాయి. అందుకే వివిధ కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీల నుంచే ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర బస్సులను నడపనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రత్యేక బస్సులు 2026 నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8 వరకు అందుబాటులో ఉంటాయని ప్రకటించింది. కార్తీక మాసం ఉన్న నేపథ్యంలో ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒక్కో బస్సులో దాదాపు 40 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, భక్తుల బృందాలు కలిసి యాత్రకు వెళ్లేందుకు ఈ సౌకర్యం ఉపయోగించుకోవచ్చు. సాధారణంగా పుణ్యక్షేత్రాలకు వెళ్లాలంటే ముందుగా బస్టాండ్‌కు చేరుకోవాలి. అక్కడి నుంచి మరో బస్సు లేదా ఇతర రవాణా సదుపాయాలను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. దీంతో కొంత మంది ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు ఉన్నవారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. విద్యార్థులకు గుడ్ న్యూస్.. తెలంగాణలో స్కూళ్లకు ప్రతి శనివారం సెలవు.. 5 రోజుల తరగతుల విధానంపై ప్రతిపాదన.. అందుకే ఎక్కువ మంది ఉంటే ఇంటి దగ్గరికే బస్సులు పంపించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీల నుంచి భక్తుల బృందాలకు అనుగుణంగా బస్సులను నడిపేలా ప్లాన్ చేస్తున్నారు. డిమాండ్ పెరిగితే బస్సుల సంఖ్య పెంచుతామని ఆర్టీసీ తెలిపింది. భక్తులు ఒకే యాత్రలో పలు ఆలయాలను సందర్శించేలా ఆర్టీసీ ప్రత్యేక సర్క్యూట్లను రూపొందించింది. కరీంనగర్ సర్క్యూట్ లో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం, కొమురవెల్లి మల్లన్న ఆలయం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను సందర్శించవచ్చు. వరంగల్ సర్క్యూట్ లో కాళేశ్వరం, వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం, లక్నవరం వంటి ప్రాంతాలను సందర్శించే అవకాశం ఉంటుంది. శ్రీశైలం సర్క్యూట్ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయంతో పాటు ఉమామహేశ్వరం, సోమశిల, కందూరు, జోగులాంబ గద్వాల క్షేత్రాలను సందర్శించవచ్చు. ఏపీలోని ప్రముఖ ఆలయాలను దర్శించుకోవాలనుకునే భక్తుల కోసం కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశఆరు. అన్నవరం, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట, అమరావతి ప్రాంతాలను కలుపుతూ యాత్రా ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకొచ్చింది. తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలం (తిరువణ్ణామలై) క్షేత్రానికి, కర్ణాటకలోని హంపి, మురుదేశ్వర్ పుణ్యక్షేత్రాలకు కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. హైదరాబాద్‌కు సమీపంలోని కీసరగుట్ట, అనంతగిరి హిల్స్, ముచ్చింతల, యాదాద్రి, సోమశిల వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించారు.డా కరీంనగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. కరీంనగర్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కరీంనగర్ ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర బస్సుల బుకింగ్, ప్యాకేజీల ధరలు, ప్రయాణ వివరాలు తెలుసుకోవాలనుకునే భక్తులు తమ ప్రాంతానికి సంబంధించిన ౧+కా౯జ డివిజన్ అధికారులకు ఫోన్ చేయవచ్చు. లేదా నేరుగా డిపోలకు వెళ్లవచ్చు. గుడ్ న్యూస్.. రాష్ట్రంలో 4.5 లక్షల మందికి కొత్త పింఛన్లు.. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

8వ వేతన సంఘంపై బిగ్ అప్‌డేట్.. జీతాల పెంపు, అమలు తేదీపై తాజా వివరాలు ఇవిగో..



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు తమ జీతాలు, పెన్షన్లు, వివిధ అలవెన్సుల సవ రణల కోసం 8వ వేతన సంఘం సిఫార్సుల వైపు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ కమిషన్ నివేదిక ఎప్పుడు వెలువడుతుందీ.. సవరించిన వేతనాలు వాస్తవ ంగా ఉద్యోగుల చేతికి ఎప్పుడు అందుతాయి అనే అంశాలపై మాత్రం ఉత్కంఠ నెలకొంది. 8వ వేతన సంఘం అక్టోబర్ 2025లో ఏర్పాటైంది. తన అధ్యయనాన్ని, పనిని పూర్తి చేయడానికి కమిషన్‌కు 18 నెలల కాలపరిమితిని కేటాయించారు. ఈ నిబంధన ప్రకారం మే 2027 వరకు నివేదిక సమర్పించడానికి గడువు ఉంది. ఇప్పటికే పలు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలతో కమిషన్ ప్రాథమిక చర్చలు పూర్తి చేసింది. ప్రక్రియ అనుకున్న సమయానికి పూర్తయితే 2027 ఫిబ్రవరి లేదా మార్చి నాటికి, లేదంటే తుది గడువైన మే 2027 నాటికి నివేదికను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉంది. కమిషన్ నివేదిక ఇచ్చిన వెంటనే సిఫార్సులు అమలులోకి రావు. ప్రభుత్వం మొదట ఈ సిఫార్సుల వల్ల పడే ఆర్థిక, పరిపాలనాపరమైన భారాన్ని అంచనా వేస్తుంది. దీనికై ఒక మంత్రుల బృందం లేదా ప్రత్యేక కమిటీ సిఫార్సులను సమగ్రంగా సమీక్షిస్తుంది. ఈ సమీక్ష పూర్తయి, ప్రభుత్వం అధికారిక ఆమోదం తెలపి ఉత్తర్వులు జారీ చేసే వరకు వేతన సవరణలు అమలులోకి రావు. ఈ సమీక్షా ప్రక్రియకు కనీసం మూడు నుండి ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. 8వ పే కమిషన్.. రైల్వే ఉద్యోగుల జీతం రూ. 18 వేల నుంచి 69 వేలకు.. కీలక ప్రతిపాదనలు ఇవే.. 8వ వేతన సంఘం సిఫార్సులు జనవరి 1, 2026 నుండి అమలులోకి వస్తాయని విస్తృతంగా భావిస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం 2027 చివరలో ఈ సిఫార్సులను ఆమోదించినప్పటికీ, పెంపుదల మాత్రం జనవరి 1, 2026 నుంచే అమలు చేస్తారు. ఆ తేదీ నుండి వాస్తవంగా జీతం పెరిగే రోజు వరకు ఉన్న మధ్య కాలాన్ని బకాయిల (అరియర్స్) రూపంలో ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లిస్తారు. గతంలో 7వ వేతన సంఘం (ఫిబ్రవరి 2014లో ఏర్పాటు, నవంబర్ 2015లో నివేదిక), 6వ వేతన సంఘం (అక్టోబర్ 2006లో ఏర్పాటు, మార్చి 2008లో నివేదిక) ప్రక్రియలను పరిశీలిస్తే, కమిషన్ ఏర్పాటు నుండి ఉద్యోగులకు చేతికి నగదు అందే వరకు సుదీర్ఘ సమయం పట్టింది. అదే తీరులో 8వ వేతన సంఘం నివేదిక 2027 నాటికి అందితే.. సమీక్షల అనంతరం 2027 ద్వితీయార్థంలో ఉద్యోగులకు పెరిగిన జీతాలతో పాటు 2026 జనవరి 1 నాటి నుండి రావలసిన బకాయిలు కూడా లభించే అవకాశాలు ఉన్నాయి. 8వ వేతన సంఘం – తరచుగా అడిగే ప్రశ్నలు 1. 8వ వేతన సంఘం ఎప్పుడు ఏర్పాటైంది దీని కాలపరిమితి ఎంత జవాబు: 8వ వేతన సంఘం అక్టోబర్ 2025లో ఏర్పాటైంది. తన అధ్యయనాలు పూర్తి చేసి నివేదికను సమర్పించడానికి కమిషన్‌కు 18 నెలల కాలపరిమితి కేటాయించబడింది. 2. వేతన సంఘం తన తుది నివేదికను ఎప్పుడు సమర్పిస్తుంది జవాబు: కమిషన్ ఇచ్చే 18 నెలల గడువు ప్రకారం మే 2027 నాటికి నివేదిక సమర్పించాలి. అయితే, సంప్రదింపులు త్వరగా పూర్తయితే లిలి2027 ఫిబ్రవరి లేదా మార్చిలిలి నాటికి కూడా నివేదిక వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 3. కమిషన్ నివేదిక సమర్పించిన వెంటనే కొత్త జీతాలు అమలులోకి వస్తాయా జవాబు: లేదు, నివేదిక ఇచ్చిన వెంటనే కొత్త జీతాలు అమలులోకి రావు. ప్రభుత్వం ఈ సిఫార్సులను వివరంగా పరిశీలించి, ఆర్థిక మరియు పరిపాలనాపరమైన భారాన్ని సమీక్షించడానికి మంత్రుల బృందం లేదా కమిటీలను నియమిస్తుంది. ఈ సమీక్షా ప్రక్రియకు కనీసం 3 నుండి 6 నెలల సమయం పట్టవచ్చు. 4. 8వ వేతన సంఘం సిఫార్సులు ఏ తేదీ నుండి అమలులోకి వస్తాయి జవాబు: 8వ వేతన సంఘం సిఫార్సులు జనవరి 1, 2026 నుండి అమలులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. జీతాలు మరియు పెన్షన్లలో జరిగే ఏ రకమైన పెంపుకైనా ఈ తేదీనే ప్రామాణికంగా తీసుకుంటారు. 5. ఉద్యోగులకు పెరిగిన జీతాలు వాస్తవంగా ఎప్పుడు అందుతాయి బకాయిలు వస్తాయా జవాబు: ప్రభుత్వం 2027 ద్వితీయార్థంలో సిఫార్సులను ఆమోదిస్తే, పెరిగిన జీతాలు 2027 నుండే చేతికి అందుతాయి. అయితే, పెంపుదల జనవరి 1, 2026 నుండి వర్తిస్తుంది కాబట్టి, ఆ మధ్య కాలానికి సంబంధించిన మొత్తాన్ని ఉద్యోగులు మరియు పెన్షనర్లకు బకాయిల రూపంలో చెల్లిస్తారు. 6. గత వేతన సంఘాల అమలు తీరు ఎలా ఉంది జవాబు: 7వ వేతన సంఘం: ఫిబ్రవరి 2014లో ఏర్పాటు చేయబడి, నవంబర్ 2015లో నివేదిక సమర్పించింది. 6వ వేతన సంఘం: అక్టోబర్ 2006లో ఏర్పాటు చేయబడి, మార్చి 2008లో నివేదిక ఇచ్చింది. గత అనుభవాల ప్రకారం వేతన సంఘం ఏర్పాటు నుండి సిఫార్సుల వాస్తవ అమలు వరకు సుదీర్ఘ ప్రక్రియ మరియు సమయం పడుతుంది.



‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్..

వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!

టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం ‘ఈఎన్ఈ రీపీట్’ టాలెండ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ.. అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్, బాలయ్య సినిమా అప్‌డేట్ ఇదే!



నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు కొరటాల శివ మార్క్ కథనం తోడైతే థియేటర్లలో అభిమానులకు పండగే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను ఘనంగా ప్రారంభించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. చీదీఖ 112కు సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అనిరుధ్ స్థానంలో మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో బాలయ్య సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నారని అభిమానులు భావించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై ఆసక్తి మరింత పెరిగింది. సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు.



పా. రంజిత్ ‘వేట్టువం’ రిలీజ్ డేట్ ఫిక్స్.. సంక్రాంతి 2027 బరిలో భారీ యాక్షన్ ఎపిక్!

సరికొత్త కథాంశాలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్, కోలీవుడ్‌లలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ ‘వేట్టువం’ విడుదలకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి 2027 కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ అండ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇది ఒక ఇంటెన్స్ పోస్ట్-అపొకలిప్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ ‘మ్యాడ్ మాక్స్: ఫ్యూరీ రోడ్’ తరహా వైబ్స్ మరియు ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. భూమి విధ్వంసం, కార్పొరేట్ సిండికేట్లు మరియు ప్రాచీన సంస్కృతికి మధ్య జరిగే పోరాట నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఆర్య హీరోగా నటిస్తుండగా, శోభిత ధూళిపాళ వి.ఆర్. దినేష్ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు కలైయరసన్, గురు సోమసుందరం, జాన్ విజయ్, షాబీర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు.

రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ప్రారంభోత్సవానికి వేళాయె.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన దర్శకుడి భార్య!



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ‘రంగస్థలం’ వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. రేపు ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండగా, అంతకంటే ముందే సుకుమార్ భార్య తబితా సుకుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు. సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో తనకు తెలుసని తెలిపారు. ఆయన పెట్టిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుకుమార్ ఎంతో సమయం కేటాయించి కథపై పనిచేశారని తబితా తన పోస్ట్‌లో వివరించారు. ఆయన రచనలో చూపించిన శ్రమ, పట్టుదల తనకు తెలుసని చెబుతూ.. ఆ కష్టం ఒక రూపం దాల్చడం చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్ -- సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. తబితా పెట్టిన ఈ పోస్ట్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా సుకుమార్ కథ కోసం ఇంతగా కష్టపడ్డారనే విషయం అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలో ఉండగా, తాజాగా దర్శకుడి భార్య చేసిన వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. ఈ సినిమా ప్రారంభోత్సవం రేపు ఘనంగా జరగనుంది. ఈ వేడుకతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సినిమా ఏ తరహా కథతో తెరకెక్కనుంది? ఇందులో రామ్ చరణ్ పాత్ర ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నలకు కొంత స్పష్టత రావచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. ‘రంగస్థలం’లో రామ్ చరణ్‌ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ జతకట్టడంతో ఈసారి ఎలాంటి కథను ఎంచుకున్నారనే ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు రేపటి వేడుకలో వెల్లడయ్యే అవకాశముంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040